ఈనాడు
సిద్దిపేట
ఆదివారం 27 ఆగస్టు 2017 16 పేజీలు



చేతులెత్తి సంఘీభావం తెలుపుతున్న ప్రజలు

జలాశయాలు.. పేటకు జీవనరేఖలు

- నిర్మాణానికి జనాల జేజేలు
- సాగునీటితో పొలాలు సస్యశ్యామలం
- నిరసన స్వరం వినిపించిన నిర్వాసితులు
- జిల్లాలో 'కాళేశ్వరం'పై ప్రజాభిప్రాయ సేకరణ తీరు



మాట్లాడుతున్న పాలనాధికారి వెంకటరామరెడ్డి, అధికారులు

(సిద్దిపేట), న్యూస్‌టుడే, సిద్దిపేట, సిద్దిపేట అర్బన్

'ఇన్నాళ్లు దగా పడ్డ తెలంగాణలో నీటి ప్రాజెక్టుల నిర్మాణం ఎంతో అవసరమని.. అన్నదాతల ఆత్మహత్యలు ఆగాలంటే కాలువల ద్వారా పొలాలకు నీళ్లు రావాలని.. ఇందు కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తవ్వాలని ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలకు చెందిన నేతలు, రైతులు, ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సిద్దిపేటలో శనివారం కాళేశ్వరం జలాశయం నిర్మాణం కోసం పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణను కలెక్టరేట్ సమీపంలోని వయోలా గార్డెన్‌లో నిర్వహించారు. జిల్లా పాలనాధికారి వెంకటరామరెడ్డి, సంయుక్త పాలనాధికారి పద్మాకర్, ఆర్డీవో ముత్యం రెడ్డి, కాలుష్యనియంత్రణ మండలి అధికారి రవికుమార్, కాళేశ్వరం ప్రాజెక్ట్ సీఈ హరిరాం, ఈపీటీఆర్ఐ ప్రతినిధులు, ఆయా గ్రామాల నుంచి తరలివచ్చిన అన్నదాతలు, వివిధ పార్టీలకు చెందిన నేతలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



ఆందోళనకారులను నిలువరిస్తున్న పోలీసులు

ఆందోళనలతో కాసేపు ఉద్రిక్తత

భూనిర్వాసితులు వేదిక వద్ద తమ నిరసన గళాన్ని వినిపించారు. పాలనాధికారి ఆదేశాలతో పలువురు వారి అభిప్రాయాలను అనుకూలంగా తెలుపుతున్న తరుణంలో మల్లన్నసాగర్ ప్రాజెక్ట్‌కు సంబంధించి భూమి కోల్పోతున్న వేములఘాట్ సహా ఇతర గ్రామాలనుంచి వచ్చిన యువత, మహిళలు, రైతులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. మా బతుకులను పట్టించుకోవాలని నినదించారు. ప్రజాభిప్రాయ సేకరణలో అందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ క్రమంలోనే పోలీసుల వారిని నిలువరించే యత్నం చేయడం.. వారు ముందుకు దూసుకొచ్చేందుకు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య సుమారు 15 నిమిషాలపాటు తోపులాట జరిగింది. ఆందోళనకారుల్ని అరెస్ట్‌చేసిన పోలీసులు రాజగోపాల్‌పేట పోలీసు స్టేషన్‌కు తరలించారు. మహిళలు సహా నిరసన తెలిపిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తరువాత నిర్వాసితుల్ని విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తూ తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మరికొంత మంది భూనిర్వాసితులు రంగధాంపల్లి చౌరస్తా వద్ద బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు పరుగుపరుగున అక్కడికి చేరుకుని.. ఆందోళకారులను అదుపులోకి తీసుకున్నారు. తరువాత ఠాణాల నుంచి వారిని పంపించేశారు.

నీళ్లతోనే భవిత..

సాగు నీటితోనే రాబోయే తరానికి మంచి భవిష్యత్తు ఉండనుందని వివిధ వర్గాల ప్రజలు తమ భావనను వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా జిల్లాలో నిర్మించ తలపెట్టనున్న నాలుగు

మిగతా 7లో



గజ్వేల్‌లో గడ్డి వినాయకుడు

జిల్లాలో నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా ఆరంభమయ్యాయి. శుక్రవారం వాడవాడలా గణపయ్యలను కొలువుదీర్చి.. పూజలు చేసి.. వేడుకలకు అంకురార్పణ చేశారు. విఘ్ననాథుడి చిత్రమాలిక మధ్యపేజీల్లో..

ఈతరం క్లబ్

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో మంచి వక్తగా మారండి!.. ప్రత్యేక శిక్షణ .... వివరాలు 3 లో

3.49 లక్షల మందికి 'బతుకమ్మ' చీరలు



జిల్లాలో వచ్చేనెల 17 నుంచి పంపిణీ

న్యూస్‌టుడే, సిద్దిపేట

'బతుకమ్మ...! తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాన్ని ప్రతిబింబించే పండుగ. ఊరూ, వాడా, పల్లె, పట్నం అనే తేడా లేకుండా మగువలంతా పూలను పూజించే మహత్తర వేడుక. ప్రకృతిని ఆరాధించే అద్భుత ఘట్టం. అంబరాన్నంటే ఆ సంబురాలు ఈ సారి మహిళలకు మరింత ఆనందం పంచనున్నాయి. కులమతాలకు అతీతంగా బతుకమ్మ సంబురాల్లో 18 ఏళ్లు నిండిన ప్రతి మగువకు చేనేత చీరలు పంచుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. జిల్లాలోనూ అధికార యంత్రాంగం ఆ దిశగా కదులుతోంది. ఈసారి సద్దుల బతుకమ్మ వేడుకల్లో మగువలు చేనేత చీరల్లో తళుక్కుమననున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఉత్సవాల్లో చీరలు పంపిణీ చేసే దిశగా ముందుకు సాగుతోంది. ఆహారభద్రత కార్డు ఉండి.. 1-8-2017 నాటికి 18 ఏళ్లు నిండిన మహిళలకు ఉచితంగా అందజేయనున్నారు. జిల్లాలో 2.81 లక్షల ఆహారభద్రత కార్డులున్నాయి. నిర్దేశిత వ్యవధి నాటికి 18 ఏళ్లు నిండిన మహిళలు 3,49,187 మంది ఉంటారని అధికారులు గుర్తించారు. 2015 డిసెంబరులో ఆహారభద్ర కార్డులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో 1-8-2017 నాటికి 18 ఏళ్లు నిండిన వారెంత మంది..? అనే వివరాలను నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ అధికారులు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఆధారంగా రేషన్‌కార్డులను మదింపు చేసి లెక్క తేల్చారు. లబ్ధిదారుల పేర్లతో కూడిన వివరాలను జిల్లాల వారీగా ప్రభుత్వానికి అందజేశారు. ఈ నేపథ్యంలో వచ్చే నెల 15వ తేదీలోగా జిల్లాకు చేనేత చీరలను తరలించే దిశగా ప్రణాళిక రూపొందించారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్‌లోని గోదాములకు వాటిని తరలించనున్నారు. వచ్చే నెల 17,18,19వ తేదీల్లో మహిళలకు అందజేస్తారు. పట్టణాల్లో పురపాలిక, నగరపంచాయతీ కమిషనర్ల నేతృత్వంలో బిల్‌కలెక్టర్లు, డీలర్, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామాల్లో వీఆర్వో/గ్రామకార్యదర్శి, డీలర్, మహిళా సమాఖ్య ఈ ప్రక్రియ చేపడుతుంది. మండలాల్లో తహసీల్దార్, ఎంపీడీఓలు పర్యవేక్షిస్తారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి చీరలు పంపిణీ చేయనున్నారు.

పండగ పూట విషాదం

- ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు
- తల్లి, కుమారుడు దుర్మరణం
- భర్త, కుమార్తెకు తీవ్రగాయాలు

భిక్కనూరు, రామాయంపేట, న్యూస్‌టుడే: అతివేగంగా వచ్చిన ఒక కారు ఇద్దరి ప్రాణాలు తీసింది. మరో ఇద్దరిని తీవ్రగాయాలు పాలు చేసి కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. ఉపాధ్యాయ కుటుంబంలో పెను విషాధాన్ని నింపిన ఈ ఘటన భిక్కనూరు మండలం అంతంపల్లి సమీపంలోని జాతీయరహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. అమ్మన్నగారి సురేశ్‌కుమార్-శారద ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు. సురేశ్‌కుమార్ మెదక్‌జిల్లా తొనిగండ్ల. ఆయన అదే జిల్లాలోని కాట్రియల్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇక శారద భిక్కనూరు బాలికల ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురిలిగా పనిచేస్తున్నారు. వీరికి శ్రీహిత్, శ్రీనిధి ఉన్నారు. పిల్లల చదువుల నిమిత్తం చాలా రోజులుగా కామారెడ్డి పట్టణంలో నివాసముంటున్నారు. కుమారుడు కామారెడ్డిలోని ఒక ప్రైవేటు పాఠశాలలో 4వ తరగతి, కుమార్తె 2వ తరగతి చదువుతోంది. వినాయకచవితి పండుగ కోసం స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. వీరి వాహనం అంతంపల్లి సమీపంలోకి రాగానే వెకన వైపు నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో వారంతా రోడ్డు కిందకు ఎరిగిపడ్డారు. శారద(41), ఆమె కుమారుడు శ్రీహిత్(11) అక్కడికక్కడే దుర్మరణం పొందారు. భర్త సురేశ్, కుమార్తె శ్రీనిధిలకు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కామారెడ్డి డీఎస్పీ ప్రసన్నరాణి, సీఐ కోటేశ్వర్‌రావు, ఎస్సై రాంబాబు, కృష్ణమూర్తి ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. తల్లి, కుమారుడి మృతదేహాలను శవపంచనామా కోసం కామారెడ్డికి తరలించారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి పంపించారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ఫజలుద్దీన్ సలాంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై పేర్కొన్నారు.


మృతులు తల్లీకొడుకులు శారద, శ్రీహిత్


రోడ్డుపక్కకు దూసుకెళ్లిన కారు


అంబులెన్సులో క్షతగాత్రులు సురేశ్, శ్రీనిధి

స్పృహ తప్పినా భార్య ధ్యానమే..

ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఉపాధ్యాయుడు సురేశ్‌కుమార్ ఒకవైపు స్పృహ కోల్పోతున్నప్పటికీ తన భార్య, పిల్లలేరంటూ సైగలు చేయడం స్థానికులను కలచివేసింది. అప్పటికే అచేతనంగా ఉన్న భార్య శారద, కుమారుడలు శ్రీహిత్ మృతదేహాలను చూసి వారికేం కాలేదు కదూ అంటూ తల్లడిల్లడం అందరితో కన్నీళ్లు పెట్టించింది. గణపతి పూజ సామగ్రి, దుస్తులు మరో పక్క పడిపోయాయి. పూజ కోసం కట్టుకోవడం కోసం తీసుకెళ్తున్న చీరనే ఆమె మృతదేహంపై కప్పాల్సి వచ్చింది. ఘటన స్థలానికి చేరుకున్న బంధువులు కన్నీరు మున్నీరుగా రోదించారు. భర్త సురేశ్‌కుమార్, కుమార్తె శ్రీనిధిలను చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. శారద, ఆమె కుమారుడు శ్రీహిత్ అంత్యక్రియలను బంధు, మిత్రుల అశ్రునయనాల శుక్రవారం సాయంత్రం పూర్తి చేశారు.

తండ్రీ కొడుకుల ఆత్మహత్య


మృతిచెందిన కుమారుడు చిన్నా


తండ్రి సంత్రాలు

సలాఖపూర్ (మద్దూరు): కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న తండ్రి మృతిని జీర్ణించుకోలేని కుమారుడు కూడా పురుగు మందు ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన మండలంలోని సలాఖపూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ధర్మారం శివారు పిట్టలగూడెం గ్రామానికి చెందిన గుజరాతి సంత్రాలు (55) కుటుంబం కొద్దిరోజులుగా మండలంలోని మర్మాములకు చెందిన బండి నరసింహారెడ్డికి చెందిన సలాఖపూర్ శివారులోని వ్యవసాయ బావి వద్ద పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పదేళ్ల క్రితం వేలేరు మండలం సోడసిపల్లికి చెందిన రాజవ్వను సంత్రాలు రెండో వివాహం చేసుకొని అక్కడే కాపురం పెట్టి ఆరునెలల క్రితం మొదటి భార్య భాగ్యమ్మ వద్దకు సలాఖపూర్‌కు వచ్చాడు. వారం తర్వాత సంత్రాలు రెండో భార్య రాజవ్వ వద్దకు వెళ్లివచ్చాడు. విషయం తెలుసుకున్న మొదటి భార్య భాగ్యమ్మ భర్తతో గొడవపడింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన సంత్రాలు ఈనెల 23న పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ అదేరోజు అర్ధరాత్రి మృతిచెందాడు. తండ్రి మరణ వార్త తెలిసిన అతని మూడో కుమారుడు గుజరాతి చిన్నా(18) ఈ నెల 24న పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు ఎస్సై వీరేందర్ తెలిపారు. సంత్రాలు మొదటి భార్య భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సంత్రాలుకు ఇద్దరు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు.

పురుగు మందు తాగి ఒకరు...


ఘటన స్థలిలో రామకృష్ణ మృతదేహం

న్యూస్‌టుడే, చిన్నకోడూరు, సిద్దిపేట అర్బన్: ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఒకరు పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిన్నకోడూరు మండలం మెట్టుబండల శివారులో శనివారం ఉదయం చోటు చేసుకుంది. సిద్దిపేట ఒకటో ఠాణా ఏఎస్సై విఠల్ తెలిపిన వివరాలు.. తూర్పు గోదావరి జిల్లా మండపేట మండలం వెలుగుతోడు గ్రామానికి చెందిన రామకృష్ణ అలియాస్ ఫణీంద్ర (36) రెండేళ్లుగా భార్య లక్ష్మితో కలిసి సిద్దిపేటలో ఉంటున్నాడు. ద్విచక్ర వాహనాల విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. వ్యాపారంలో నష్టం రావడంతో కుటుంబం గడవడానికి అప్పులు చేశారు. రాబడి లేకపోవడంతో అప్పులు తీర్చలేనని మనస్తాపం చెందిన రామకృష్ణ శుక్రవారం ఉదయం మార్కెట్‌కు వెళుతున్నానని చెప్పి తిరిగి రాలేదు. శనివారం ఉదయం మెట్టుబండల శివారులో మేకల కాపరులకు మృతదేహం కంటబడింది. విషయం తెలుసుకున్న సిద్దిపేట పోలీసులు ఘటన స్థలికి చేరుకొని పరిశీలించగా మద్యంలో పురుగు మందు కలుపుకుని తాగి ఆత్యహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. మృతుడి చరవాణి ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించిన పోలీసులు శవ పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. భార్య లక్ష్మి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై వివరించారు. రామకృష్ణకు రెండేళ్ల కుమార్తె ఉంది.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

తూప్రాన్: ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. తూప్రాన్ ఎస్సై పరశురామ్ తెలిపిన వివరాల మేరకు.. మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేటకు చెందిన యశ్వంత్‌రెడ్డి(39) పోతరాజ్‌పల్లిలోని విద్యుత్ మరమ్మతుల కేంద్రంలో కార్మికుడిగా పని చేస్తున్నారు. విద్యుత్ మరమ్మతుల కేంద్రంలో జేఎల్‌యంగా విధులు నిర్వర్తిస్తున్న లక్ష్మినారాయణ గురువారం రాత్రి తన ద్విచక్రవాహనంపై యశ్వంత్‌రెడ్డిని లింగారెడ్డిపల్లిలో దించడానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో లింగారెడ్డిపేట చౌరస్తా వద్ద రోడ్డు మలుపు తిరుగుతున్న సమయంలో హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో యశ్వంత్‌రెడ్డి తీవ్రంగా గాయపడగా, లక్ష్మినారాయణకు స్వల్పగాయాలయ్యాయి. యశ్వంత్‌రెడ్డిని మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతిచెందారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు. మృతుడికి భార్య నీరజ, కొడుకు, కూతురు ఉన్నారు. మరమ్మతుల కేంద్రంలో 20 ఏళ్లుగా సేవలందిస్తున్న యశ్వంత్‌రెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలని విద్యుత్ మరమ్మతుల కేంద్రం కార్మికులు డిమాండ్ చేశారు. విద్యుత్ మరమ్మతుల కేంద్రం కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉంటూ కార్మికులకు అండగా నిలిచారని కొనియాడారు. ఆయన మృతిపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

లారీల ఢీ ఇద్దరికి తీవ్రగాయాలు


గాయపడ్డ రణ్‌బీర్‌సింగ్


జగదేవం

కొండపాక: నిలిచి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలోని దుద్దెడ శివారులోగల 132 కేవీ సబ్‌స్టేషన్ సమీపంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. సిద్దిపేట వైపు నుంచి హైదరాబాద్ నుంచి వెళుతున్న లారీ టైరు పంక్చర్ కావడంతో రోడ్డు పక్కన ఆపి మరమ్మతు చేసుకుంటున్నారు. ఆ సమయంలో వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో వెనక లారీలోని ఈ పంజాబ్ రాష్ట్రానికి చెందిన క్లీనర్ జగదేవం(45), డ్రైవర్ రణ్‌బీర్‌సింగ్(46)కు తీవ్ర గాయాలయ్యాయి. కొండపాక 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, రమేశ్ క్షతగాత్రులను సిద్దిపేటలోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత


బియ్యం పరిశీలిస్తున్న పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశం

జగదేవపూర్, న్యూస్‌టుడే: 67 క్వింటాళ్ల చౌక బియ్యం నల్ల బజారుకు తరలిస్తుండగా గ్రామస్థులు పట్టుకున్నారు. మండల కేంద్రానికి చెందిన కొంత మంది వ్యాపారులు అడ్డదారిలో చౌక బియ్యం కొనుగోలు చేసి లారీలో తరలిస్తున్నారు. శనివారం లారీలో 50 కిలోల 132 సంచుల బియ్యాన్ని లోడు చేసి స్థానిక పెట్రోల్ బంక్ వద్ద నిలిపిన విషయం తెలుసుకున్న గ్రామ యువకులు పక్కా సమాచారంతో విషయం అధికారులకు చేరవేశారు. 67 క్వింటాళ్లు పక్క గ్రామంలో లోడు చేసుకున్న డ్రైవర్ మిగిలిన భర్తీ కోసం జగదేవపూర్‌లో మరికొంతమంది వ్యాపారుల వద్ద మరిన్ని సంచులు నింపేందుకు హమాలీల కోసం పెట్రోల్ బంక్ వద్ద నిలిపినట్లు తెలుస్తోంది. రంగంలోకి దిగిన జిల్లా సహాయ పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశం, స్థానిక ఉప తహసీల్దారు వీఆర్వోలతో కలసి లారీని స్థానిక ఠాణాకు తరలించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ మొత్తం 132 సంచులుండగా అందులో 48 సంచుల్లో పసుపు కలిపారని, మిగిలినవి అడ్డ నూకలుగా చేసుకుని తీసుకువచ్చారని అన్నారు. ఇవి చౌకబియ్యంగా ప్రాథమిక నిర్ధారణకు వచ్చి నమూనాలు తీసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి బియ్యాన్ని స్వాధీన పర్చుకుంటున్నట్లు చెప్పారు.

భార్యను వేధిస్తున్న భర్తపై కేసు

చిన్నకోడూరు: మద్యానికి బానిసై భార్యను తరచూ వేధిస్తున్న భర్తపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధి కస్తూరిపల్లికి చెందిన బాలయ్యకు అదే గ్రామానికి చెందిన భాగ్యతో ఇరవై రెండేళ్ల కిందట వివాహం అయింది. వివాహం అనంతరం బాలయ్య జీవనోపాధి నిమిత్తం గుజరాత్ వెళ్లి కుట్టుమిషన్ పనులు నిర్వహించారు. ఏడేళ్ల కిందట తిరిగి స్వగ్రామానికి వచ్చారు. అప్పటి నుంచి మద్యానికి బానిసైన బాలయ్య ముగ్గురు కుమార్తెలతో గొడవ పడుతూ భార్యను తరచూ వేధిస్తున్నారనే భార్య ఫిర్యాదు మేరకు భర్తపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ డిమాండ్


సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

అక్కన్నపేట (హుస్నాబాద్ గ్రామీణం): గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. శనివారం అక్కన్నపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలకు ముందు గిరిజనులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ వచ్చే నెల మొదటి వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ ఇవ్వకపోతే మొదట చలో సిద్దిపేట కార్యక్రమం చేపడతామన్నారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు. ఆవిర్భావం నాటికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద మిగులు బడ్జెట్ ఉందని, అప్పుడు అప్పులు రూ. 60 వేల కోట్లు ఉండగా సరైన ప్రణాళికలు లేకపోవడంతో తాజాగా రూ.1.20 లక్షల కోట్లకు పెరిగాయన్నారు. ఈ అప్పులు దేనికి ఖర్చు పెట్టారో వెల్లడించాలన్నారు. కమీషన్ల కోసమే మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పనులు చేపట్టారన్నారు. 2014కు ముందు ప్రాజెక్టుల ఆయకట్టు ఎంత ఉంది. ప్రాజెక్టుల రీడిజైనింగు, కొత్త ప్రాజెక్టుల నిర్మాణంతో ఎంత ఆయకట్టు పెరిగిందో చెప్పాలన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనులకే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారన్నారు. ప్రతిరోజూ గత ప్రభుత్వం, ప్రతి పక్షాలను తిట్టడం తప్ప చేసిందేమీ లేదన్నారు. సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులంతా గత ప్రభుత్వాల్లో పనిచేసిన వారే అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. చాలా చోట్ల రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాలేదన్నారు. సీఎం హోదాలో ప్రకటించిన బంజారా భవన్, యాదవ, క్రిస్టియన్, బ్రాహ్మణ, కేరళ భవన్ నిర్మాణాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. తాత్కాలిక ప్రకటనలతో ఆయా వర్గాల ప్రజలకు ఉపశమనం కల్గించడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి 3 ఏళ్లు గడుస్తున్నా ఆర్టీసీ, హైకోర్టు వర్గీకరణ చేయలేదన్నారు. అంతకుముందు హుస్నాబాద్, గాంధీనగర్, అక్కన్నపేట గ్రామాల్లో పలువురిని పరామర్శించారు. సమావేశంలో సింగిల్ విండో అధ్యక్షుడు బొలిశెట్టి శివయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి, కార్యదర్శులు చిత్తారి రవీందర్, కోమటి సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర్ల అశోక్‌బాబు పాల్గొన్నారు.

విద్యుత్తు టవర్ల నిర్మాణం నిలిపివేతకు ఉత్తర్వులు జారీ

చిన్నగుండవెల్లి (సిద్దిపేట రూరల్): తమ పంట పొలాల్లో సౌర విద్యుత్తు టవర్ల నిర్మాణాన్ని చేపట్టకూడదని, సంబంధిత పనులు నిలిపివేయాలని కోరుతూ సిద్దిపేట మండలం చిన్నగుండవెళ్లికి చెందిన సుమారు 14 మంది రైతులు ఇటీవల సిద్దిపేట న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ క్రమంలో సిద్దిపేట కోర్టు జూనియర్ సివిల్ జడ్జి పనులు నిలిపివేతకు ఉత్తర్వులు జారీ చేశారు. సంబంధిత రైతుల భూముల్లో పనులు నిలిపివేయాల్సిందిగా స్పష్టంగా చేశారు. కేసు తదుపరి విచారణ నిమిత్తం న్యాయమూర్తి వాయిదా వేశారు. పనులు నిలిపివేయాలని బాధిత రైతులు పలుమార్లు సంస్థ ప్రతినిధులను కోరినా స్పందించక పోవడంతో వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

హుస్నాబాద్ ఆసుపత్రి బైపాస్ రహదారికి

మహర్దశ

పునురుద్ధరణకు రూ.1.40 కోట్లు ● టెండర్లు పిలిచాం

'ఈనాడు' కథనాలకు స్పందించిన మంత్రి హరీశ్‌రావు



గుంతలమయంగా బైపాస్ రహదారి

న్యూస్‌టుడే, హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నాగారం వెళ్లే బైపాస్ రోడ్డుకు మహర్దశ పట్టనుంది. రెండు వరుసలుగా రహదారి పునరుద్ధరణకు రూ.1.40 కోట్లు మంజూరు చేయించారు. టెండర్లు పిలిచాం.. మూడు నెలల్లో పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. కొన్నేళ్లుగా ప్రమాదకరంగా తయారైన ఈ రహదారి నిర్లక్ష్యానికి గురయ్యింది. కేవలం అర కిలోమీటరు దూరం ఉన్న సిమెంటు రహదారి దారుణంగా తయారయ్యింది. కరీంనగర్, వరంగల్, జనగామ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలకు ఈ రహదారి మీదుగా రాకపోకలు సాగుతుంటాయి. ఆదమరిచి ప్రయాణిస్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అంతర్ జిల్లాలకు అనుసంధానంగా ఉన్న బైపాస్ రోడ్డును అభివృద్ధి చేయాలంటూ 'ఈనాడు-సిద్దిపేట' సంచికలో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈక్రమంలో 'న్యూస్‌టుడే'తోపాటు స్థానిక శాసనసభ్యుడు వొడితల సతీష్‌కుమార్, నగర పంచాయతీ ఛైర్మన్ సుద్దాల చంద్రయ్య తదితరులు.. ఈనెల 14న హుస్నాబాద్ పర్యటనకు వచ్చిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి రోడ్లు భవనాల శాఖ సీఈ, ఎస్‌ఈలతో చరవాణిలో మాట్లాడారు. పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈనెల 24న హుస్నాబాద్‌లో తీజ్ ఉత్సవాలకు హాజరైన మంత్రి హరీశ్ మాట్లాడుతూ ఆసుపత్రి బైపాస్ రోడ్డుకు రూ.1.40 కోట్లు మంజూరు చేయించామని.. టెండర్లు పిలిచినట్లు పేర్కొన్నారు. మూడు నెలల్లో రహదారి నిర్మాణ పనులు పూర్తి అవుతాయని వివరించారు. రహదారిని పునరుద్ధరిస్తే హుస్నాబాద్ పట్టణవాసులతోపాటు ఐదు జిల్లాల ప్రయాణికులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. ముఖ్యంగా పట్టణ ప్రజలు ఆసుపత్రి, మండల పరిషత్, ఆదర్శ పాఠశాల, విద్యుత్తు ఉపకేంద్రం, బస్‌స్టేషన్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానికుల ఇబ్బందులు తొలగిపోతాయి.



ఈ ఏడాది ఏప్రిల్ 29న ప్రచురితమైన కథనం



మే 28వ తేదీన..

పోరాటాలతో మహిళల హక్కుల సాధన



ప్రిన్సిపల్ భవానిని సత్కరిస్తున్న అధ్యాపక బృందం



హాజరైన విద్యార్థినులు

సిద్దిపేట టౌన్: పురుషులతో సమానమైన సామర్థ్యాలు కలిగి ఉన్నా మహిళలను ఇంకా వివక్ష వెంటాడుతోందని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భవాని అన్నారు. సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. కుటుంబాన్ని సమర్థంగా మహిళలు మాత్రమే నిర్వహిస్తారన్నారు. హక్కులను పోరాడి సాధించుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. అన్ని రంగాల్లో ప్రతిభ చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలుగు, అర్థశాస్త్ర అధ్యాపకులు నిర్మలా కుమారి, భవాని మాట్లాడుతూ.. చదువుతో హక్కులు సాధించుకోవచ్చన్నారు. అనంతరం ప్రిన్సిపల్‌ను సత్కరించారు. అధ్యాపకులు శైలజ, సరోజ, జ్యోత్స్న, రమణి తదితరులు ఉన్నారు.

● మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మారుతున్న సమాజంలో ప్రత్యేకతను చాటాలని ప్రిన్సిపల్ భవాని అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుటుంబ స్థాయి నుంచి ప్రపంచస్థాయి వరకు మహిళలు అనేక అంశాల్లో ప్రతిభ కనబర్చుతున్నారని తెలిపారు. అధ్యాపకురాలు జ్యోతి, టీఎస్‌కేజీ ప్రతినిధి శ్వేత, ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమ అధికారి సువర్ణాదేవి మాట్లాడారు. అన్నిరంగాల్లో తమదైన పాత్రను పోషించాలన్నారు. పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

30, 31 తేదీల్లో జిల్లాస్థాయి ఖోఖో పోటీలు

సిద్దిపేట టౌన్: పాఠశాల క్రీడల సమాఖ్య (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 30, 31 తేదీల్లో జగదేవపూర్ మండలం గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో కృష్ణారెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సుజాత తెలిపారు. అండర్-14, 17 విభాగాల్లో 30వ తేదీన బాలికలకు, 31న బాలురకు నిర్వహిస్తామన్నారు. ఎంఈవోలు, వ్యాయామోపాధ్యాయులు ఎంపికైన జట్లను పంపించాలన్నారు. ఆయా తేదీల్లో ఉదయం 9 గంటలకు పోటీలు జరుగుతాయని, బోనఫైడ్ ధ్రువపత్రంతో హాజరు కావాలని సూచించారు.

'క్రైస్తవుల సమస్యలు పరిష్కరిస్తాం'



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఫారూఖ్

సిద్దిపేట: క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. జిల్లా క్రైస్తవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సిద్దిపేటలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ...సిద్దిపేటలో పెద్ద చర్చి నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు సహకరించారన్నారు. నియోజకవర్గంలో వారి సంక్షేమానికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తెరాస జిల్లా మైనార్టీ నేత సికిందర్ మాట్లాడుతూ...చర్చి ముందు సీసీ రహదారి నిర్మాణానికి, అంతిమ యాత్ర రథం మంజూరుకు మంత్రి హరీశ్‌రావు సహకరించారన్నారు. దళిత క్రైస్తవులను దళితులుగా పరిగణించాలని కోరుతూ సమావేశంలో తీర్మానం చేశారు. దీని ప్రతిని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పంపారు. పట్టణంలోని చర్చి స్థలంలో క్రైస్తవ భవన్ నిర్మించాలని కోరారు. సమావేశంలో ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ సురేశ్‌కుమార్, గురువు రెవరెండ్ అశోక్, సంఘం ప్రతినిధులు ప్రసాద్, అనిల్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిద్దిపేట టౌన్: 2017-2018 విద్యా సంవత్సరంలో పట్టణంలోని అక్షర జూనియర్ కళాశాలలో సార్వత్రిక పది, ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని సమన్వయకర్త విఠల్ తెలిపారు. సెప్టెంబరు 4వ తేదీలోగా ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించవచ్చని చెప్పారు. పూర్తి వివరాలకు 99493 30329 చరవాణిలో సంప్రదించాలన్నారు.

● చదువు మధ్యలో మానేసిన వారికి సార్వత్రిక పాఠశాల ద్వారా విద్యాభ్యాసం చేసే అవకాశం ఉందని నేతాజీ పబ్లిక్ పాఠశాల హెచ్‌ఎం సుభాష్ అన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ చదివే అవకాశాన్ని సదినియోగం చేసుకోవాలని, ఈ మేరకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. పూర్తి వివరాలకు పాఠశాలలో లేదా 98662 31122 చరవాణిలో సంప్రదించాలని కోరారు.

నేటి జిల్లా సదస్సుకు తరలిరావాలి



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి నర్సింలు, నేతలు

సిద్దిపేట టౌన్: అటవీ శాఖలో ఒప్పంద కార్మికులుగా విధులు నిర్వర్తించే వారికి కనీసం వేతనం చెల్లించాలని, సదుపాయాలు కల్పించాలని తెరాసకేవీ రాష్ట్ర కార్యదర్శి మంచె నర్సింలు కోరారు. సిద్దిపేటలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేటలోని ప్రశాంతినగర్ పరిధి పద్మశాలి కల్యాణ మండపంలో ఆదివారం జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20 సంవత్సరాలుగా కనీస వేతనాలు లేక అటవీ శాఖలో ఒప్పంద కార్మికులుగా పని చేస్తున్న (నర్సరీ, అడవుల్లో మొక్కల పెంపకం, నీటిని పోయడం) వారికి కనీస వేతనం కరవైందన్నారు. ఈ నేపథ్యంలో కనీస వేతనంగా రూ.18,500 వేతనం, భవిష్యనిధి, ఈఎస్‌ఐ, బీమా సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వివిధ అంశాలపై జిల్లా సదస్సులో చర్చ ఉంటుందన్నారు. విజయవంతం చేయాలన్నారు. ప్రతినిధులు, కార్మికులు మల్లేశం, రమేశ్, భూపతి, శంకర్, పోచయ్య, రమేశ్, బాలనర్సయ్య, బీడీ సంఘం అధ్యక్షుడు జి.నర్సింలు తదితరులు ఉన్నారు.

సిద్దిపేట

మండల పరిషత్తు సమావేశం వాయిదా

నంగునూరు రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించ తలపెట్టిన మండ పరిషత్తు సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఎంపీడీవో నాగేశ్వర్ తెలిపారు. సిద్దిపేటలో జరిగే కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణ సభ ఉన్నందున ఈ నెల 28న సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

టీకాలతో బహుళ ప్రయోజనం

సిదిపేట అర్బన్: చిన్నారులకు తట్టు, రుబెల్లా టీకాలు వేయిస్తే బహుళ ప్రయోజనాలు ఉన్నాయని కౌన్సిలర్ శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేటలోని ఆదర్శ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు టీకాలు వేయించారు. తల్లిదండ్రులు పిల్లలకు టీకాలు తప్పని సరిగా ఇప్పించాలన్నారు.

విఘ్నాలను తొలగించే వినాయకా.. శరణు

ఘనంగా గణేశ్ ఉత్సవాలు ప్రారంభం


సిద్దిపేట పటేల్‌పురాలో సాయిరాం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో..


చిన్నకోడూరు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో..

సిద్దిపేట టౌన్: విఘ్నాలను తొలగించే వినాయకుడు మండపాల్లో కొలువుదీరాడు. శుక్రవారం చవితి సందర్భంగా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రంగురంగుల విద్యుత్తు దీపాలు.. ఆధ్యాత్మికతను చాటే భక్తి గీతాలు.. ప్రత్యేక పూజలతో మండపాల నిర్వాహకులు ఎవరికి వారు ప్రత్యేకత చాటారు. నేత్రానందం కలిగేలా మండపాలను తీర్చిద్దారు. ప్రతిమల వద్ద శుక్రవారం రాత్రి మొదలు.. శనివారం ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ యువజన సంఘాల ప్రతినిధులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేసి పర్యవేక్షణ చేపట్టారు. ప్రజలకు ప్రసాదాలు పంచిపెట్టారు.

చిన్నకోడూరు: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం చవితి వేడుకలు నేత్రపర్వంగా కొనసాగాయి. గణనాథుడిని స్తుతిస్తూ భక్తి భావంతో ప్రజలు మునిగి తేలుతున్నారు. వినాయకుల విగ్రహ ప్రతిష్ఠకు ఏర్పాటు చేసిన మంటపాలు వివిధ ఆకృతుల్లో అలంకరించగా అందరినీ ఆకట్టుకుంటున్నాయి. చవితి పండగ సందర్భంగా శుక్రవారం ఇళ్లలోనూ చిన్న వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. స్వామికి ఉండ్రాళ్లు, పాయసం నైవేద్యంగా నివేదించి భక్తి శ్రద్ధలతో కొలిచారు. మంటపాల వద్ద యువజన సంఘాల ప్రతినిధులు, చిన్నారుల సందడి నెలకొంది. మండల కేంద్రంలోని అంబేడ్కర్ యువజన సంఘం, సౌమిత్రి ఫ్రెండ్స్ యూత్, రాయల్ ఛాలెంజ్, డాల్ఫిన్ యువజన సంఘాల ఆధ్వర్యంలో గణనాథునికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బెజ్జంకి, న్యూస్‌టుడే: నవరాత్రుల పాటు భక్తుల పూజలు అందుకునేందుకు మండలంలోని గ్రామగ్రామాన గణనాథులు కొలువుదీరారు. వారం రోజుల నుంచి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లలో నిమగ్నమైన నిర్వాహకులు, సభ్యులు మండపాలను అందంగా తీర్చిద్దారు. శుక్రవారం సాయంత్రం వివిధ ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన వినాయక విగ్రహాలను డప్పు చప్పుళ్లు, భక్తుల కోలాటం ఆటల మధ్య వైభవంగా మండపాలలో నెలకొల్పారు. మంగళహారతులు, నైవేద్యాలు సమర్పించి అర్చకుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకున్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ చౌక్ వద్ద గణేష్ ఉత్సవ కమిటీ, గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో శివసాయి మిత్రమండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన మట్టి వినాయక ప్రతిమలు ఆకర్షణగా నిలిచాయి. మండల జడ్పీటీసీ సభ్యుడు శరత్‌రావు, ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పాలకసభ్యులు పలు మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. నవ యువ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన భారీ వినాయకుడి ప్రతిమ ఆకట్టుకుంది. విద్యుత్తు దీపాల కాంతులు, భక్తి


బెజ్జంకిలో భారీ మట్టి వినాయకుడు


చిన్నకోడూరు డాల్ఫిన్ యువజన సంఘం ఆధ్వర్యంలో..


బెజ్జంకి ప్రధాన కూడలిలో మట్టి ప్రతిమ


సిద్దిపేటలో చిన్నారులు


బెజ్జంకిలో ప్రజాప్రతినిధులు, యువకులు


సిద్దిపేట అంబేడ్కర్ నగర్‌లో..


చిన్నకోడూరు రాయల్ ఛాలెంజ్ ఆధ్వర్యంలో..


సిద్దిపేటలో..


చిన్నకోడూరు సౌమిత్రి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో...

నేటి నుంచి ఎస్ఎస్‌వై శిబిరాలు

సిద్దిపేట టౌన్: ఎస్ఎస్‌వై (సిద్ధ సమాధి యోగా) ఆధ్వర్యంలో సిద్దిపేటలో మూడు ప్రాంతాల్లో యోగా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎస్‌వై ప్రతినిధులు, శిక్షకులు కృష్ణ, దివ్యమ్మ, భారతమ్మ తెలిపారు. సిద్దిపేటలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. పట్టణంలోని అన్నపూర్ణేశ్వరి ఆలయం, ఎన్జీవోస్ కాలనీలో మాతృమందిరం, రామరాజు హనుమాన్ ఛారిటబుల్ ట్రస్టు భవనంలో ధ్యాన తరగతులు నిర్వహిస్తామన్నారు. ఆదివారం నుంచి తరగతులు ప్రారంభమవుయని, నేటి సాయంత్రం 5.30 గంటలకు పరిచయ కార్యక్రమం చేపడతామన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో శిబిరాలు జరుగుతాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షకులు వాసు, ఎన్.కైలాసం ఉన్నారు.

ప్రాజెక్టులతోనే కులవృత్తులకు మహర్దశ

గుర్రాలగొంది (చిన్నకోడూరు): నీటి సౌకర్యంలేకే కుల వృత్తులు మరుగున పడ్డాయని సర్పంచి ఆంజనేయులు అన్నారు. మండల పరిధి గుర్రాలగొంది నుంచి సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ అభిప్రాయ సేకరణకు పలు సంఘాల ప్రతినిధులు శనివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. నీటి సౌకర్యం లేక గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తుల జీవితాలు అత్యంత దయనీయంగా మారాయన్నారు. రైతుల జీవితాల్లో వెలుగు నింపడంతో పాటు కుల వృత్తులకు పూర్వ వైభవం తీసుకు రావాలనే సంకల్పంతో ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకుందన్నారు. ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. జిల్లా కేంద్రానికి తరలివెళ్లిన పలు కుల సంఘాల ప్రతినిధులు ఎంపీపీ మాణిక్యరెడ్డితో కలిసి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని కోరుతూ జేసీ పద్మాకర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మల్లేశం, ఉప సర్పంచి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

30న ముఖాముఖి నిర్వహణ

సిద్దిపేట అర్బన్: సిద్దిపేట పురపాలిక పరిధిలోని ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న యువతీ యువకులకు ఈ నెల 30న ముఖాముఖి నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రమణాచారి తెలిపారు. రుణాలకు పట్టణంలోని 385 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఈనెల 30న ఉదయం 11 గంటలకు జరిగే ముఖాముఖికి అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు.

సీపీఎస్ రద్దు కోరుతూ 28న ర్యాలీ

బెజ్జంకి, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఈ నెల 28న సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్ అన్నారు. ఎన్జీవో భవన్ నుంచి ర్యాలీ ప్రారంభమై కలెక్టరేట్ వరకు కొనసాగుతుందని, సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, జాక్టో సభ్యులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిద్దిపేట

జిల్లా స్థాయి క్రీడలకు 18 మంది ఎంపిక

సిద్దిపేట టౌన్: ఎస్‌జీఎఫ్ మండల స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో సిద్దిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వ్యాయామోపాధ్యాయుడు కాటం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం భగవంతయ్య, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

సమస్యలు చూడండి.. పరిష్కారం చూపండి

వాట్సాప్‌లో సమస్యల నివేదనకు ప్రాంతాల వారీగా చరవాణి నంబర్లు..

సిద్దిపేట	98850 89979
సిద్దిపేట టౌన్	99635 85053
సిద్దిపేట అర్బన్	94928 30010
సిద్దిపేట రూరల్	91774 54529
చిన్నకోడూరు	94923 02029
నంగునూరు	94401 26566
బెజ్జంకి	94409 42189

న్యూస్‌టుడే, సిద్దిపేట టౌన్

పరిష్కారానికి నోచని సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి మరమ్మతులు చేపట్టి ఇక్కట్లు తీర్చాలని వేడుకుంటున్నారు. తమ కాలనీల్లో అవస్థలు తీర్చాలని కోరుతూ 'న్యూస్‌టుడే' వాట్సాప్ ద్వారా అధికారులకు విన్నవిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో సమస్యలు వాటికి అధికారుల సమాధానలు ఇలా..

రహదారిపై నీటి వృథా..



సమస్య: పట్టణంలోని గ్యాస్ గోదాం వీధిలో ఎదురుగా రహదారిపై నల్లా నీరు వృథాగా వెళ్తోంది. పగిలిన పైపులైన్‌కు మరమ్మతు చేయకపోవడంతో తరచూ ఇదే పరిస్థితి ఎదురవుతోంది. నీటి వృథాను అరికట్టాలి. **- రాజు, సిద్దిపేట**

సమాధానం: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. పునరావృతం కాకుండా చూస్తాం. **- లక్ష్మణ్, పురపాలిక డీఈ, సిద్దిపేట**

పనిచేయని శుద్ధినీటి కేంద్రం..



సమస్య: పట్టణంలోని ఇందిరానగర్ పరిధి వడ్డెర కాలనీలో బాలవికాస శుద్ధినీటి కేంద్రంలో నీరు సరిగా రావడం లేదు. ఎప్పుడు పని చేస్తుందో తెలియడం లేదు. కనీసం రీఛార్జి చేయించేందుకు ఎవరూ అందుబాటులో ఉండటం లేదు. మురుగు కాల్వ కోసం గుంత తవ్వడంతో వెళ్లలేని స్థితి. మూడు నెలలుగా ప్రైవేటుగా నీటిని కొనుగోలు చేస్తున్నాం. **- కాలనీవాసులు**

సమాధానం: సమస్య పరిష్కారానికి త్వరలో చర్యలు తీసుకుంటాం.

- రమణాచారి, పురపాలిక కమిషనర్, సిద్దిపేట

అధ్వాన సీసీ దారితో అవస్థలు

సమస్య: పట్టణంలోని భారత్‌నగర్‌లో సీసీ రహదారి అధ్వానంగా మారింది. ఏళ్ల కిందట నిర్మించడంతో గుంతలు తేలి సీసీ తొలగిపోయింది. ఫలితంగా కాలనీవాసులు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట మరింత ఇబ్బందికరంగా మారింది. **- శ్రవణ్, కాలనీవాసి**

సమాధానం: ఇబ్బందులు ఎదురుకాకుండా మరమ్మతులు చేపడతాం.

- లక్ష్మణ్, పురపాలిక డీఈ, సిద్దిపేట





తారు దారిలో గుంత..

సమస్య: సిద్దిపేటలోని ముస్తాబాద్ చౌరస్తాలో తారు దారిపై గుంత ఏర్పడింది. వర్షాకాలం కావడంతో నీరు నిలుస్తోంది. చిన్నపాటి గుంత కారణంగా వాహన చోదకులు అవస్థ పడాల్సి వస్తోంది. మరమ్మతు చేయించండి. **- శివ, సిద్దిపేట**

సమాధానం: రహదారిపై గుంతలు పడిన చోట ప్యాచ్ పనులు చేయిస్తాం.

- రమణాచారి, పురపాలిక కమిషనర్, సిద్దిపేట

ముంపు గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి

సిద్దిపేట అర్బన్: ప్రాజెక్టులపై సిద్దిపేటలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ తెరాస ప్లీనరీని తలపించిందని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాపరెడ్డి ఆరోపించారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టులపై ప్రజాభిప్రాయ సేకరణను సంబంధిత ముంపు గ్రామాల్లో నిర్వహించాల్సి ఉండగా సిద్దిపేటలో నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సేకరణ తీరు సరిగా లేదని, ఈ అంశంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, తెదేపా నాయకులు దరిపల్లి చంద్రం, మధుసుదన్‌రెడ్డి, శ్రీనివాస్, భరత్, రమేష్, శ్రీనివాస్, మహేష్ తదితరులు ఉన్నారు.

మిట్టపల్లిలో వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

మిట్టపల్లి (సిద్దిపేట అర్బన్): వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెరాస సీనియర్ నాయకుడు మల్లారెడ్డి సూచించారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో శుక్రవారం కరీంనగర్ చెందిన మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు దివాకర్, రాఘవుల ఆధ్వర్యంలో రోగులకు షుగర్, బీపీ, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం రూ.20 వేల విలువైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు నర్సింలు, శ్రీనివాస్, కనకయ్య, ఆసుపత్రి సిబ్బంది కిరణ్‌కుమార్, కరుణాకర్, తదితరులు ఉన్నారు.

అరెస్టులు అప్రజాస్వామికం

చిన్నకోడూరు: ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వం ఒంటెద్దు పోకడను కొనసాగిస్తూ, నిలదీసిన పార్టీల నేతలు, రైతులను అరెస్టులు చేయించడం అప్రజాస్వామికమని తెదేపా జిల్లా అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో రైతుల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, విపక్ష పార్టీలకు నామమాత్ర అవకాశం ఇచ్చి తెరాస నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ తెదేపా, కాంగ్రెస్ నేతలు సిద్దిపేట రంగీలా దాబా చౌరస్తా వద్ద శనివారం మధ్యాహ్నం ధర్నాకు దిగారు. ధర్నా చేస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని చిన్నకోడూరు ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు తాము వ్యతిరేకం కాదని, నిర్వాసిత రైతులకు సరైన పరిహారం చెల్లించి జీవనోపాధి కల్పించాలన్నదే తమ ప్రధాన లక్ష్యమన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దరిపల్లి చంద్రం, తెదేపా చిన్నకోడూరు, నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మల్లేశం, ములుగు ఎంపీపీ వెంకటరామరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు శ్రీనివాస్‌రెడ్డి, నంగునూరు కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు డి.యాదగిరి, ఎంపీటీసీ సభ్యుడు స్వామి, విపక్ష నేతలు హైదర్, భరత్, బాలకృష్ణ, దేవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

చట్ట ప్రకారం ప్రజాభిప్రాయ సేకరణకు డిమాండ్

న్యూస్‌టుడే, సిద్దిపేట రూరల్: పర్యావరణ రక్షణ చట్టం ప్రకారం ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద పవన్, సీపీఐ అనుబంధ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ డిమాండ్ చేశారు. సిద్దిపేటలో శనివారం నిర్వహించిన కాళేశ్వరం ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా సంయుక్త పాలనాధికారి పద్మాకర్‌కు వినతి పత్రం అందజేశారు.

★ 2013 చట్టం ప్రకారం నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని, నిర్వాసితులకు తగిన న్యాయం చేయాలని కోరుతూ సిద్దిపేటలో శనివారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో జేసీ పద్మాకర్‌కు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ వర్మ, నాయకులు గూడూరి శ్రీనివాస్, వహీద్‌ఖాన్‌లు వినతిపత్రం అందజేశారు.

రైతుల అరెస్టు తగదు: కాంగ్రెస్

సిద్దిపేట టౌన్: ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా తమ అభిప్రాయం వ్యక్తం చేసిన రైతులను అరెస్టు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. సిద్దిపేటలో శనివారం నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణితో కలిసి వారు మాట్లాడారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా చేపట్టిన అభిప్రాయ సేకరణ రైతులను మోసం చేసేదిగా ఉందన్నారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా పరిహారం చెల్లింపు సరికాదన్నారు. మరోవైపు అన్నదాతలపై కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పోలీసుల పహారా మధ్య పాలన సాగుతోందని విమర్శించారు, నాయకులు నరేశ్, రాజు, మహేందర్, ఎల్లయ్య, పరశురాములు తదితరులు ఉన్నారు.

గ్రామ సేవకులకు సన్మానం

రాముని‌పట్ల (చిన్నకోడూరు): మదర్ థెరెసా జయంతిని పురస్కరించుకొని శనివారం మండల పరిధి రామునిపట్ల, ఇబ్రహీంనగర్ గ్రామాల్లో గ్రామ సేవకులను సన్మానించారు. రామునిపట్లలో అక్షర సేద్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఇబ్రహీంనగర్‌లో సర్పంచి జ్యోతి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు భైతి దుర్గయ్య మాట్లాడుతూ.. మదర్ థెరెసా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచి లావణ్య, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, భాగ్యలక్ష్మి, తెరాస నేతలు రాజలింగం, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

మంచి కండీషన్‌లో ఉన్న Scorpio Vehicle 2013 Modal (White) Central locking అమ్మకానికి కలదు. ✆ 9490975251.

ట్రాక్టర్ అమ్మబడును: HMT ట్రాక్టర్ 25HP- స్ప్రేయర్ ట్రాలీ, కల్టివేటర్ & రోటోవేటర్‌తో కలిపి ట్రాక్టర్ అమ్మబడును. సంప్రదించండి: 9866140026

BUSINESS SERVICES

WANTED DEALERS / AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Business Opportunity in Education & E-Pay Seva Dist & Mandal Area wise 9052339052/ 8498963334/ 8498963335/ 8790439969

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

అత్యంత ఆదరణపొంది 31-8-17న ముగియనున్న LIC పాలసీ. 6 రకముల బెనిఫిట్స్, తక్కువ రేటు ఎక్కువ ఇన్సురెన్స్, M.B.తో మళ్ళీ పొందలేని ఆఫర్ కుటుంబ సభ్యులందరికి అనువైనది తప్పక నేడే సంప్ర ✆ 9494611640

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

పేపర్ ప్లేట్స్ టి కప్స్ గ్లాస్ మీ ఇంటి వద్దనే తయారు చేస్తూ ఆదనంగా సంపాదించండి మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌పోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్. పల్లవి పేపర్ ప్లేట్స్. Cell: 73370 41857.

హైదరాబాద్‌లోని పేరొందిన & లాభాన్నివ్వగల స్కూళ్ళు టేకోవర్ నందు ఆసక్తి గల పార్టీల కొరకు అన్వేషిస్తున్నవి. సంప్ర॥ 9985099285

రూ. 25,000/- పెట్టుబడితో మంచి సంపాదన. స్కూల్స్, కాలేజిల్లో Health Project. జిల్లాలవారీగా ఫ్రాంఛైజీకి ఆహ్వానం. Meditrix, ✆ 7997584124/ 7893449208.

BUILDING & CONSTRUCTION

30 Yrs. Expert Advice. Attractive Elevations, Architectural, Structural, Vastu, Online Permissions. GHMC/ HMDA/ DTCP. ✆: 9000933140

EDUCATION

B.Sc. (Agriculture) icar acredited low fee. Limited Seats. Ph.D. (Regular/Part Time) Cell: 79012 42909, 96761 18505.

DISTANCE EDUCATION

University Admissions For BA Bcom Bsc MA Mcom Msc MBA MCA Maw Blisc Mlisc Ct: 9603937005.

INDUSTRY

MACHINERY FOR SALE

ప్లాస్టిక్ ఇంజక్షన్ మొల్డింగ్ మిషన్ 100 Tones కెపాసిటి గల మిషన్ అమ్మబడును. ✆ 9100720757

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I. Kammari Sairaj Kumar S/o. Sanjeeva Raj, R/o: H.No. 2-4-8, Basaweshwar Nagar, Sangareddy. Shall here forth be known as Kammari Sanjeevani Raj kumar, S/o. Sanjeevaraj as per Aadhar Card Indentity.

JOB TRAINING

GST, Tally ERP9 Sales & Training @ Tally Institute Sanga Reddy -By Pass Road ✆ 8328676943, 9490784350

PEOPLE CARE

OLD AGE HOME

Susheel Foundation Oldage Home. Homely Atmosphere Personal & Medical Care, Veg Food, @ Madinaguda, Miyapur ✆ 9030008981, 9030217194

ప్రేరణ ఓల్డేజ్‌హోమ్ & హోమ్‌కేర్ సర్వీస్ వృద్ధులకు మంచాన పడ్డవారికి 24గం॥ మీ ఇంటి వద్దనే సేవలు. చేయుటకు నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 9848432559/ 7658930880

REAL ESTATE

Consult 30yrs Expert Before You Buy. Vaastu, Technical LRS / GHMC / HMDA / DTCP Permissions. Architect- Structural Services. ✆:9000933140

FLAT FOR SALE

Pragathinagar Opp: JNTU 2BHK Ultra Deluxe Flats 1040 Sft N/W/F with Car Park, Manjeera. Ready to Occupy ✆ 9866103020

మంగళగిరి – తెనాలి రోడ్‌లో నేషనల్ హైవే దగ్గర న్యూలగ్జరీ 2, 3 బెడ్‌రూమ్ ఫుల్‌ఫినిష్డ్ ఫ్లాట్స్ అన్ని అత్యాధునిక వసతులతో చ॥అ॥ 3200/-లకే అమ్మకం. ✆ 92468 84929.

HOUSE FOR SALE

Deendayal Nagar, Old Safilguda, North Facing Indp. Houses 112 Sq.ys 3 floors Ph: 8639859817, 9885796021.

శామీర్‌పేట దగ్గర విల్లా ప్లాట్స్ & HMDA గేటెడ్ కమ్యునిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధర రూ॥ 24 లక్షలు. 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd. ✆ 94947 29074.

PLOT FOR SALE

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

హయత్‌నగర్ తుప్రాన్‌పేట్ గ్రీన్‌సిటీ, మల్కాపూర్, చౌటుప్పల్, బాటసింగారం, అబ్దుల్లాపూర్‌మెట్, కోహెడ, పెద్దఅంబర్‌పేట్ పరిసర ప్రాంతాలలో ప్లాట్లు అమ్మ/ కొనబడును ✆ 9885554302

శామీర్‌పేట్, కరీంనగర్ హైవే Facing, ORR దగ్గరలో HMDA approved Layout L.P.No.05/LO/Plg/HMDA/ 2017, Nalsar, BITS కి దగ్గరలో గే॥ కమ్యూనిటీ మరియు అన్ని Dev. తో 120, 200, 400 గ॥ల ప్లాట్లు Bank loan facility సంప్ర॥ 9908017659.

హైద్రాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ॥కే HMDA ప్లాట్స్ కలవు 22 లక్షలకే 2BHK హౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. ✆ 9642142265

COMMERCIAL SPACE FOR SALE

Prime Commercial Plot at Thumukunta 100ft Road Facing Alwal to Shamirpet Road. Site Suitable for Multiplex, CommercialMall,Hospital, EducationInstitute, Hotels & Hi End Residential Aprts Etc., 9600 sq.yds or Partly 2400Yds, Available Contact Genuine buyers. Srihari 9885516833

LAND FOR SALE

మెదక్ జిల్లా నర్సాపూర్ పరిసరాలలో నీటి వసతి ఉన్న 10 ఎకరాల వ్యవసాయ భూమి కావలెను. ఓనర్స్ మాత్రమే. సంప్రదించండి సెల్: 9182119071

WANTED

సంగారెడ్డి/ పోతిరెడ్డిపల్లిలో అపార్ట్‌మెంట్ (> 900 చ॥అ॥, <4 సం॥ ఓల్డ్) రెడీ టూ మూవ్ అమ్మకానికి ఉంటే కాల్ చేయండి. 9492094754.

LEASE / SALE

12 Acres Agri Land with 5 Acres Mango Garden for Lease. Fencing, Bore, Drip, Maali Room, Goushala with Two Cows at Dakur Village near Jogipeta Contact: ✆ 9490118870/ 8008572358.

JOBS

Ajax- FIORI Self Loaders, Operators Required. Call Future Builders, Kompally. 9666705042, 9701092332.

Urgently Required in A Cold Chain Company Post Harvest Management Executive Qualification: B.Sc/ M.Sc. in Agriculture with 1-2 Years of relevant work experience in Post Harvest Management & Marketing/ Cold Chain. Location-Hyderabad. Email Us: kp@ecozensolutions.com

Wanted DRA/ NON DRA Collection Exe for Credit Card Telecallers & Team Leaders for Doing Collections. Two Wheeler Must. ✆ 7702422444/ 9912989999.

AUTOCAD D'men In PreDCR, Arch-structural 3DsMax. Experts For Elevations, Interiors. Site Engrs. All 2yrs. exp. Sal 30K. ✆:9000933140.

Job Openings in Airlines: Qlf: Any Graduation, Age: 18 to 28 yrs. with good communications. Techmate ✆ 9666696318 / 9666696085.

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

Wanted Senior Accountant M/F, Site Supervisor (BITU Men Roads Experience. Tipper Drivers @ Tupran. Ph: 9032229786/ 8886922228. Salary: 15K.

Wanted Prod. Sup. Chemist Accountant Electrician 1-3 yrs Exp ✆ 9492921966 Email: production@apex-hcp.in Nr. ICRISAT, PTC.

Lalitha Spices Wanted Distributors & Sales Executives Experienced Candidates are Required ✆ 9030732777/ 8341443477

Wanted Marketing Manager New District wise. Contact immediately Sysford Healthcare. Kukatpally Hyd. ✆ 9704545445.

వర్నిలో ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు నందు శిక్షణ ఇచ్చి జాబ్ ఇప్పించబడును. Q: 8వ తరగతి ఆపైన. సం॥ ✆: 9490640409, 8978788537.

TV 45 న్యూస్‌నందు పనిచేయుటకు విడియో ఎడిటర్స్ సబ్ ఎడిటర్స్, గ్రాఫిక్స్ డిజైనర్స్ స్క్రిప్ట్‌రైటర్స్, ప్రోగ్రాం డైరెక్టర్స్, కెమెరామెన్స్, మేకప్‌మెన్స్, HR ఆఫీస్‌బాయ్స్, సెక్యూరిటిగార్డ్స్, తెలుగు డిటిపి, యాంకర్స్, అన్ని ఏరియాలలో రిపోర్టర్స్, కొత్తవాళ్ళకు అవకాశం అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Shyam Prasad Broad Casting Hyd. ✆ 9502921983/ 7386926221/ 7036656909.

I.T.C లో సిగరెట్ సేల్స్‌మెన్‌గా పనిచేయుటకు సంగారెడ్డి పరిసర ప్రాంతంలో గలవారు కావలెను జీతం: Rs.10,000 కు పైన Cont: 9908075486, 9652220044

సంగారెడ్డి I.T.I దగ్గర ఆపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేయుటకు (భార్య-భర్తలు) 25-40 సం॥లోపు ఇంట్లో వంట చేయుటకు వెంటనే కావలెను 7893372992.

సోనాలిక ట్రాక్టర్స్ వారి రాయల్ ట్రాక్టర్స్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్ మేనేజర్‌లు, సేల్స్ ఆఫీసర్‌లు, మెకానిక్స్, రిసెప్షనిస్ట్, అకౌంటెంట్స్ కావలెను. విద్యార్హత అర్హతలకు పరిమితి లేదు వెంటనే సంప్రదించగలరు. 8978234568.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

SBI లైఫ్‌ఇన్సురెన్స్‌నందు ఫైనాన్షియల్ అడ్వైజర్ కొరకు నియామకాలు జరుగుచున్నవి. అ: SSC ఆపై. వ: 25 సం॥ పై. Incom 20000-50000సంపాదించుకోవచ్చును. ✆ 9959643456

నిరుద్యోగులకు శుభవార్త. హైదరాబాద్‌లో కొత్తగా ఓపెన్ చేసిన MNC కంపెనీలో పర్మనెంట్ జాబ్స్ కలవు (MALES). ఎటువంటి ఫీజు లేదు. వయస్సు 18-26. నెలకు 10-15 వేలు సంపాదన. రూమ్, ఫుడ్ ఫ్రీ. కృష్ణ - 9030225252.

తెలంగాణ వార్తలు న్యూస్ ఛానల్‌లో న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ. జీ: 18,000/- ✆ 9553009758/ 9652236957.

హేచరీస్ & బ్రీడింగ్ పౌల్ట్రిఫామ్‌లో పనిచేయుటకు 2-3 Exp. సూపర్‌వైజర్‌లు కావలెను. Ph: 040-66629542, 9948094902

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్‌లు, & ఫ్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్‌లు కావలెను. ✆ AP:8639000084/ 7993704937/ TS:8142322214/ 53.

సంగారెడ్డిలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నీషియన్స్, కావలెను. జీతం: 6000 + కమీషన్. అర్హత: 10వ తరగతి, ఆపైన ✆ 9666235337, 7842423222

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, నర్సింగ్ సిబ్బంది బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ (DMLT. B.Sc MLT) ఇంటర్వ్యూ తేది: 2-9-17, సమయం: 11am to 4pm, శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్, సంగారెడ్డి. Cont: 9849549216

తెలుగు లేడీ టెలికాలర్స్ కావలెను. మా లేడీస్ హాస్టల్‌లో ఉంటూ Job చేయుటకు కావలెను. జీతం: 8000/- నుండి 15,000/- వరకు. Ph: 9154326219.

MARKETING / SALES

Wanted Marketing Executives For A Reputed Photo Album Printing Digital Press Medak, Siddipet Candidates Prefer 2 Wheeler Must. ✆ 8977077736/ 9100235553

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

ప్రభుత్వ కాంట్రాక్టర్ వద్ద మండలాల వారిగా పనిచేయుటకు M/F మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 9100639214/ 9133511799

FACULTY / TEACHERS

Wanted Vice Principal English Teacher, Driver for a School Near Dundigal Airport Accomodation Provided Ph: 9849078989 Also Counsellor at Secunderabad College ✆ 9848288989

MEDICAL

Urgently Req Bloodbank Technicians Exp/ Freshers & Marketing Exe's Sanjeevini Bloodbank. RTC 'X' Roads, Hyd. ✆ 9246508593

SECURITY GUARDS

Watchman/ తోట పనికి గండిపేటలో భార్యభర్తలు కావాలి. గది ఇవ్వబడును. ఫోన్: 9704567031, 7674805132.

TOURS & TRAVELS

ఇండియన్ టూర్స్ & ట్రావెల్స్ గుజరాత్ 4 జ్యోతిర్లింగాల యాత్ర రూ॥ 18500/-, శ్రీలంక రామాయణ యాత్ర రూ॥ 42,000/-, టూర్ మొత్తం అన్ని వసతులతో ✆ 9963984131/ 8790006131

కావేరిపుష్కరాలు, మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే గోవా & కర్ణాటక 20 క్షేత్రాల AC యాత్ర Sep 4న & తమిళనాడు శ్రీరంగంలో పుష్కర స్నానమాచరించే రామేశ్వరం 30 క్షేత్రాల AC యాత్ర Sep 15న. ✆ 98662 46466.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, ఫోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

11/9/17 కావేరి పుష్కరాలు భో॥వ॥ 6 రో॥ 9 యా॥ 7500/- కావేరి పుష్కరాలతో దక్షిణ దేశయాత్ర 11 రో॥ 25 యా॥ 12500/- భాస్కరరావు. 9848486847/ 9989649141

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పీఆర్‌టీయూ జిల్లా సమావేశం

సిద్దిపేట, న్యూస్‌టుడే: సిద్దిపేటలోని కొండా భూదేవి గార్డెన్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా సర్వసభ్య సమావేశం జరుగుతుందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త నరేందర్ రెడ్డి తెలిపారు. 22 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ, ప్రాథమిక సభ్యులు రావాలని సూచించారు.

'బతుకమ్మ' చీరలపై దృశ్య సమీక్ష

సిద్దిపేట, న్యూస్‌టుడే: బతుకమ్మ చీరల పంపిణీ ప్రణాళికబద్ధంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి ఈ అంశంపై శనివారం దృశ్య సమీక్ష జరిపారు. సిద్దిపేట కలెక్టరేట్‌లో జేసీ పద్మాకర్ సహా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సెప్టెంబరులో ఎలాంటి కార్యచరణతో ముందుకు సాగాలో వివరించారు. సమీక్షలో పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కమిషనర్ రమణాచారి, చేనేత, జౌళిశాఖ అధికారి రవి, మార్కెటింగ్ శాఖ అధికారి నాగేశ్వర శర్మ పాల్గొన్నారు.

భూ విక్రయంలో మోసం: కేసు

చిన్నకోడూరు: ఒకే వెంచర్‌లోని భూమిని పలువురికి విక్రయించి మోసం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు.. మండల పరిధి పెద్దకోడూరు శివారులోని పలు సర్వే నెంబర్లలోని (300/అ, 300/ఆ, 301, 210) 3. 05 ఎకరాల భూమిని కొంత మంది భూ వ్యాపారులు 2009లో శివపురి వెంచర్ పేరిట పలువురికి విక్రయించారు. ఇదే భూమిని 301/ఇ పేరిట పట్టాదారు పాసు పుస్తకాలను తయారు చేసిన వేణుమాధవ్ గుప్త అనే భూ వ్యాపారి బాలకిషన్‌రావుతో పాటు మరో ఇద్దరికి విక్రయించాడు. దీంతో ఇదే భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి ఉన్న నంగునూరు మండలం దర్గపల్లికి చెందిన నారాయణరెడ్డి చిన్నకోడూరు ఠాణాలో శుక్రవారం ఫిర్యాదు చేయగా వేణుమాధవ్ గుప్త, బాలకిషన్ రావులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

జలాశయాలు.. పేటకు జీవనరేఖలు

(మొదటిపేజీ తరువాయి) జలాశయాలతో 22 మండలాల్లో కాలువల ద్వారా నీళ్లు అందనున్నాయన్నారు. ప్రాజెక్ట్‌ను అందరూ స్వాగతించాల్సిన పరిణామమని ఎక్కువ మంది తమ ప్రసంగంలో వ్యక్తపరిచారు. అనంతగిరి సాగర్, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మసాగర్ నిర్మాణం వల్ల అందే గోదావరి నీళ్లతో 3.81 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుందనే ఆశాభావాన్ని ప్రజాప్రతినిధులు వెల్లడించారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా వివిధ వర్గాల నుంచి మొత్తం 410 వినతులను జిల్లా సంయుక్త పాలనాధికారి స్వీకరించారు. ప్రజాభిప్రాయ సేకరణ ముందురోజు వరకు 149 వినతులు రాగా.. శనివారం నాటి కార్యక్రమంలో మరో 261 విన్నపాలు ఉన్నతాధికారులకు అందాయి. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా జిల్లా నలుమూలల నుంచి వివిధ సంఘాల నాయకులు, కులవృత్తుల వారు సంఘీభావాన్ని తెలిపేందుకు ర్యాలీగా తరలివచ్చారు. పలువురు ప్రాజెక్ట్‌కు అనుకూలమనే నినాదాలతో కూడిన బ్యానర్లను ప్రదర్శించారు.



ప్రాజెక్టులకు అనుకూలంగా ర్యాలీగా వస్తూ..



ఆందోళనకారులను వ్యానులో ఎక్కిస్తున్న పోలీసులు

పరిహారం పెంపునకు డిమాండ్

భూముల్ని కోల్పోతున్న పలువురు తమ అభిప్రాయాల్ని అధికారులకు వినిపించారు. ముఖ్యంగా మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ ముంపు గ్రామాలైన తొగుట మండలం వేములఘాట్, ఏటిగడ్డకిష్టాపూర్, పల్లెపహాడ్ కొండపాక మండలం ఎరవల్లికి చెందిన పలువురు ప్రసంగించారు. ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి భూమి ఇస్తున్న తమను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ విషయంగా పాలనాధికారి సహా ప్రజాప్రతినిధులు అన్ని రకాలుగా విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిహారం పెంపు విషయమై పునరాలోచించాలని కోరారు. రెండు పంటలతో ఇక్కడి రైతులు బతికేవారని.. రూ.6 లక్షల పరిహారంతో ఎక్కడా భూమిని కొనలేని దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. మరోవైపు ప్రజాభిప్రాయ సేకరణలో పోలీసులు అవలంబించిన తీరుని వారు తప్పుబట్టారు.

పరస్పరం.. వాగ్వాదం

ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో పలువురు మాట్లాడుతుండగా కొందరు అభ్యంతరం తెలిపారు. అందరికీ మాట్లాడే అవకాశం ఉండాలనే ఉద్దేశంతో పాలనాధికారి మైకును తన ఆధీనంలో పెట్టుకున్నారు. నిర్ణీత వ్యవధిని మించి సాగుతున్న ప్రసంగాలు సహా రాజకీయ ప్రస్తావన వచ్చిన సమయాల్లో మైకును కట్ చేశారు. దీంతో కొన్ని సందర్భాల్లో ప్రతిపక్షపార్టీ నాయకులతోపాటు భూనిర్వాసితులు పాలనాధికారి తీరును తప్పుబట్టారు. ప్రాజెక్ట్‌కు అనుకూలంగా మాట్లాడిన వారి విషయంలో పెట్టని నిబంధనలు తాము పరిహారం సహా భూనిర్వాసితుల వేదనను వెల్లడిస్తే మైక్ కట్ చేయడం సరైనది కాదని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి ప్రతాప్‌రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డిలు కలెక్టరుతో అన్నారు. మరోవైపు దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి మాట్లాడుతూ.. ప్రాజెక్ట్‌కు అనుకూలంగా ఉన్న వారు చేతులెత్తాలని కోరగా.. చాలా మంది చేతులెత్తి సంఘీభావం తెలిపారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్ సంస్థ అధ్యక్షురాలు సజయ ఎమ్మెల్యే తీరుని తప్పుబట్టారు. ఈ విషయమై పాలనాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆమెకు స్వల్ప వాగ్వాదం జరిగింది. మరోవైపు ఇర్కోడ్‌కు చెందిన తెరాస నాయకుడు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ భూనిర్వాసితుల త్యాగం గొప్పదని.. మా గ్రామస్తులమంతా ఇంటికి రూ.100 చొప్పున వసూలు చేసి సుమారుగా రూ.62వేలను భూనిర్వాసితులకు అందించాలనకుంటున్నామని తన ప్రసంగంలో పేర్కొనడంతో భూనిర్వాసితులు పెద్ద ఎత్తున అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. నాయకుడి మాటల తీరును తప్పుబట్టారు. అవసరమైతే తామే ఇంటికి రూ.వెయ్యిచొప్పున సేకరించి అందిస్తామని మాకు న్యాయం చేయమని ఆయనతో వాదనకు దిగారు. ఈ తరుణంలో పాలనాధికారి జోక్యం చేసుకుని కార్యక్రమాన్ని కొనసాగించారు.

రాష్ట్రం సాధించింది నీటి కోసమే

- కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎంపీ



న్యూస్‌టుడే, సిద్దిపేట, సిద్దిపేట అర్బన్: తెలంగాణ రాష్ట్రం సాధించింది నీటి కోసమే. గత ప్రభుత్వాలు సాగు నీటి రంగాన్ని పూర్తిగా విస్మరించాయి. ఫలితంగానే తెలంగాణ బతుకుచిత్రం ధ్వంసమైంది. కాళేశ్వరం ప్రాజెక్టుతో సిద్దిపేట, మెదక్ జిల్లా ప్రజల జీవితాలు బాగుపడతాయి. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు వల్ల సముద్రంలో వృథాగా కలిసే గోదావరి జలాలు సద్వినియోగం అవుతాయి. దీని వల్ల పర్యావరణానికి ఎలాంటి ముప్పులేదు. దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరమే లేదు.

మల్లన్నసాగర్ కట్టి తీరాలి

- సోలిపేట రాంలింగారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే



ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా కొమురవెల్లి మల్లన్నసాగర్ కట్టితీరాలి. పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు లేని ప్రాజెక్టు ఇది. పైగా పర్యావరణ హితకారి. ఈ ప్రాజెక్టుల నిర్మాణంతో ప్రజల జీవన విధానంలో మార్పు వస్తుంది. అన్నదాతల ఆత్మహత్యలకు అడ్డుకట్ట పడుతుంది. భూనిర్వాసితుల గురించి ఆలోచించి వారికి సరైన న్యాయం చేయాలి.

రైతులందరికీ మేలు: సతీష్‌కుమార్, ఎమ్మెల్యే, హుస్నాబాద్



ఈ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయి. ఇది వారికి మేలు చేస్తుంది. పర్యావరణానికి ఎలాంటి చేటు లేదు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చాలనేది సీఎం కేసీఆర్ సంకల్పం. ఇందులో దాదాపు 50 శాతం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాకారం కానుంది. బంగారు తెలంగాణ నిర్మాణానికి ఇది ఊతంగా మారనుంది.

శతశాతం అవసరం

- ఫారూఖ్‌హుస్సేన్, ఎమ్మెల్సీ



కాల్వల ద్వారా బీడు భూములకు గోదావరి జలాలు అందించాలంటే ప్రాజెక్టులు నిర్మించాలి. ప్రాజెక్టులు లేక సమైక్య రాష్ట్రంలో ఎంతగానో నష్టపోయాం. కేసీఆర్ మా బతుకులు బాగు చేస్తారని జనం నమ్ముతున్నారు. వారి జీవన స్థితిని మార్చేందుకు చేపట్టిన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలి. దానికి అంతా సహకరించాలి.

పరిశ్రమలు వస్తాయి: నర్సారెడ్డి, రహదారుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్



ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగం పరిపుష్టం అవుతుంది. దీంతో పాటు పారిశ్రామీకరణకు అవకాశాలు పెరుగుతాయి. నీరు సమృద్ధిగా అందుబాటులోకి రావడం వల్ల పరిశ్రమల ఏర్పాటుకు ఊతం లభిస్తుంది. రహదారి వ్యవస్థ బాగుంది. రైల్వే లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ దశలో ప్రాజెక్టుల నిర్మాణం వల్ల ఈ ప్రాంతానికి ఎంతో మేలు జరుగుతుంది.

అధిక పరిహారం చెల్లించాలి: ప్రతాప్‌రెడ్డి, తెలుగు రైతు రాష్ట్రాధ్యక్షుడు



ప్రాజెక్టులకు మేం వ్యతిరేకం కాదు. వాటిని నిర్మించాల్సిందే. రైతుల న్యాయమైన డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం వ్యవహరించడం తగదు. అధిక పరిహారాన్ని చెల్లించాలి. జిల్లాలో 17 వేల ఎకరాల భూమి ముంపునకు గురవుతోంది. ఇందులో దాదాపు 3800 ఎకరాల అటవీభూమి ఉంది. భూసేకరణ చేపట్టాక పర్యావరణ అనుమతుల గురించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం సరికాదు. నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ఎకరాకు కేవలం రూ.6 లక్షల పరిహారం చెల్లిస్తే ఏం లాభం...బహిరంగ మార్కెట్లో రూ.25-30 లక్షలకు ఎకరం భూమి లభిస్తోంది.

అరెస్టులు తగవు: చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్‌నేత



పర్యావరణ అంశంపై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ సమావేశానికి వచ్చిన వేములఘాట్ ప్రజలను అరెస్ట్ చేయడం తగదు. అభిప్రాయ సేకరణ తర్వాత భూసేకరణ చేపట్టాలి. ఈ ప్రాజెక్టు విషయంలో అందుకు భిన్నమైన స్థితి నెలకొంది. ఖరీఫ్, రబీలో గ్రామాల్లో సర్వే చేసి దాని ఆధారంగా పరిహారం నివేదిక ఇవ్వాలి. అలా చేయడం లేదు. పర్యావరణ అనుమతులు రాకుండానే ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారు. ఇది సరికాదు.

ఊరిని ఎలా వదులుకోమంటారు..?

- శ్రీనివాస్‌రెడ్డి, రైతు, వేములఘాట్



గ్రామంలో ప్రతి ఎకరాలో రెండు పంటలు పండుతాయి. ఇలాంటి గ్రామం ముంపునకు గురవుతుంటే దాన్ని ఎలా వదిలిపొమ్మంటారు..? మా బాధ మీరు అర్థం చేసుకోండి. మా ప్రాంతంలో దాదాపు 1800 ఎకరాల అటవీ భూమి ఉంది. జింకలతో పాటు ఔషధ మొక్కలున్నాయి. ఇవన్నీ మల్లన్నసాగర్‌లో మునిగిపోనున్నాయి. అభిప్రాయం తెలపడానికి 100మంది వస్తే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇలా అడ్డుకోవడం తగదు.

ఇన్నాళ్లూ రైతులు ఆగమయ్యారు

- కనకవ్వ, మహిళా రైతు, సిద్దిపేట నియోజకవర్గం



బోర్ల మీద బోర్లు వేసి ఎండిపోవడంతో రైతులు ఆగమయ్యారు. ప్రాజెక్టులు నిర్మిస్తే రైతుల జీవితాలు మారతాయి. తెలంగాణ రాష్ట్ర సాధన ఎంత ముఖ్యమో.. ఇప్పుడు నీరు కూడా అంతే ముఖ్యం. చాలా మంది గ్రామాల్లో వ్యవసాయం వదిలేసి వలస వెళ్లారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే మళ్లీ వారంతా గ్రామాల బాట పడతారు.

సమాచార వాహిని

సిద్దిపేట టౌన్: సిద్దిపేటలోని మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేటు లిమిటెడ్‌లో ఆగస్టులో పలు కొత్త చిట్టీలు ప్రారంభం అవుతున్నాయి. వాటిల్లో చేరాలని ఆసక్తి ఉన్న వారు పట్టణంలోని సంస్థ కార్యాలయంలో మేనేజర్ కె.శ్రీధర్‌ను సంప్రదించాలి. సెల్‌ఫోన్ నం. 90596 50949, 99498 49410 సంప్రదించి పూర్తి వివరాలు పొందవచ్చు.

చిట్టీల వివరాలివీ..

చిట్	గ్రూపు	కాలపరిమితి (నెలలు)	నెలసరి కిస్తీ (రూ.)	చిట్‌వాల్యూ (రూ.)
ఎల్‌టీ	టీ ఎస్‌డీ	50	10,000	5,00,000
ఎల్‌టీ	ఎక్స్ ఎస్‌డీ	50	20,000	10,00,000
ఎల్‌టీ	డీ ఎస్‌డీ	50	50,000	25,00,000
ఎఫ్‌టీ	డీ ఎస్‌డీ	40	50,000	20,00,000
ఎఫ్‌టీ	బీ ఎస్‌డీ	40	5000	2,00,000
ఎఫ్‌టీ	డబ్ల్యూ ఎస్‌డీ	40	2,500	1,00,000

సంప్రదించాల్సిన చిరునామా

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేటు లిమిటెడ్,
ఇంటి నం. 3-4-59, 2వ అంతస్థు, ఫిర్‌దౌస్ ప్లాజా,
కరీంనగర్ రోడ్డు, సిద్దిపేట - 502 103

రామసముద్రం పనుల పరిశీలన

దుబ్బాక, న్యూస్‌టుడే: ఈ నెల 25న 'ఈనాడు'లో వచ్చిన 'సుందరీకరణలో నాణ్యతకు తిలోదకాలు' కథనానికి అధికారులు స్పందించారు. దుబ్బాక రామసముద్రం చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా పగిలిన తూము పైభాగాన్ని, బీటలువారిన మెట్లకు మరమ్మతులు చేయించారు. అదేవిధంగా సుందరీకరణ పనుల్లో ఏర్పడిన నాణ్యత లోపాలను శనివారం ఇరిగేషన్ ఈఈ రవీందర్‌రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఈఈ మధుసూదన్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్టపై ఏర్పడిన బురదను తొలగించి బలోపేతం చేయాలని పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారి వెంట అధికారులు శ్రీనివాస్‌రావు, హరికిషన్, రాజేందర్ తదితరులున్నారు.

29న సిద్దిపేటకు అబ్దుల్ కలాం సందేశ్ యాత్ర

సిద్దిపేట టౌన్: కలాం ఫౌండేషన్, డీఆర్డీవో, చిన్మయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో 'అబ్దుల్ కలాం సందేశ్ వాహిని' పేరిట చేపట్టిన బస్సు యాత్ర ఈ నెల 29న సిద్దిపేట చేరుకుంటుందని సిద్దిపేట చిన్మయ మిషన్ స్వామి యజ్ఞానంద, మాతాజీ ఉషా చైతన్య తెలిపారు. సిద్దిపేటలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మాజీ రాష్ట్రపతి వర్ధంతి నుంచి జయంతి వరకు 85 రోజుల పాటు యాత్ర సాగుతుందని, రామేశ్వరం నుంచి మొదలైన యాత్ర రాష్ట్రపతి భవన్ వరకు నిర్వహిస్తారన్నారు. ఇందులో భాగంగా తెలంగాణలో హైదరాబాద్, సిద్దిపేట ప్రాంతాల్లో ఈ యాత్ర నిర్వహిస్తుండటం విశేషమన్నారు. విజన్ 20-20ని గుర్తుచేస్తూ ప్రధాని బస్సు యాత్రను ప్రారంభించారని తెలిపారు. కలాం జీవిత చరిత్ర, వారి సందేశాలు, విజయాలు విద్యాసంస్థల్లో వివరిస్తారన్నారు. బస్సులో వివిధ చిత్రాలు, పుస్తకాల ప్రదర్శన ఉంటుందన్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు సిద్దిపేటలో యాత్ర ఉంటుందన్నారు. చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో స్థానికంగా ఇందూరు కళాశాల, పాఠశాలలు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. రామరాజు హనుమాన్ ఛారిటబుల్ ట్రస్టు, అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి, వాసవి క్లబ్, మైత్రి అసోసియేషన్ ప్రతినిధులు అంజయ్య, కైలాసం, వేణు, హరికృష్ణ, నవీన్‌కుమార్, శివ్వా శ్రీనివాస్, నర్సింలు తదితరులు ఉన్నారు.

48 మందిపై కేసు

సిద్దిపేట టౌన్: ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియను అడ్డుకునేందుకు ప్రయత్నించిన పలువురిపై సిద్దిపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాలు.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సిద్దిపేటలో శనివారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణను తొగుట మండలం వేములఘాట్, చిన్నకోడూరు మండలం చంద్లాపూర్‌కు చెందిన సుమారు 48 మంది అడ్డగించే యత్నం చేశారు. ఈ క్రమంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిపై కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని సొంత పూచీకత్తుపై సాయంత్రం వదిలిపెట్టామని ఎస్సై వివరించారు.

విఘ్నాలు తొలగించే వినాయకా.. శరణు



క్యాంపు కార్యాలయంలో పూజలు చేస్తున్న ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి


హత్నూర సాయి యూత్ ఆధ్వర్యంలో...


దుబ్బాక స్నేహశీల యూత్ ఆధ్వర్యంలో


మెదక్ కొలిగడ్డలో...


గజ్వేల్ పట్టణం వాసవినగర్ కాలనీలో 17 అడుగుల భారీ గణపతి


ఎనిమిది అడుగుల అగర్‌బత్తీని వెలిగిస్తున్న మంత్రి


సిద్దిపేటలో గణేశుడికి నమస్కరిస్తున్న మంత్రి హరీశ్‌రావు


కొల్చారంలో...


నర్సాపూర్ జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో...


సిద్దిపేటలో వాసవి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో..


హత్నూర రాంసేనా ఆధ్వర్యంలో...


నర్సాపూర్ ఎన్జీఓ కాలనీలోని సాయిబాబా ఆలయంలో...


సిద్దిపేటలోని మోహినిపురాలో..


బీడీ కాలనీ న్యూనవోదయ యూత్ ఆధ్వర్యంలో...


ములుగు మండలంలో మొక్కజొన్న గణపతి...


సిద్దిపేటలో రామరాజు రావిచెట్టు హనుమాన్ ఆలయంలో..


సిద్దిపేటలో హారతి ఇస్తూ..


హుస్నాబాద్‌లో..


హుస్నాబాద్ పద్మశాలి ఆధ్వర్యంలో..


వాట్సప్ చిత్రాలు

పర్యావరణ హితాన్ని కాంక్షిస్తూ కాలనీలు, అపార్ట్‌మెంట్లలో ఏర్పాటు చేసిన మట్టి గణపతుల చిత్రాలు పంపించమంటూ 'ఈనాడు' ఇచ్చిన పిలుపునకు పలువురు పాఠకులు స్పందించారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల చిత్రాలను పంపించారు. ఆయా చిత్రాలు ఇలా...


చేగుంటలో లంబోదర గణేష్ మండలి ప్రతిష్ఠించిన మట్టి గణపతి


సిద్దిపేట జిల్లా మద్దూరులో..



సిద్దిపేట జిల్లా చేర్యాలకు చెందిన సింధుజ తయారుచేసిన మట్టి వినాయకుడు


మెదక్ పట్టణం ఆటోనగర్‌కు చెందిన స్మితిక రూపొందించిన మట్టి గణపతి


సిద్దిపేట పట్టణం కలకొండకాలనీలో..


కొండపాకలో జాగృతి ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుడు


మెదక్ పట్టణంలో అశోక డిజిటల్ కలర్ ల్యాబ్‌లో..



బల్దియా కార్యాలయ ఆవరణలో జలపాతం

ఆకర్షణ కల్ల.. అస్తవ్యస్తమే నిలువెల్లా!

పచ్చదనం, ఆపక్కనే చల్లటి నీటి తుంపర్లు చల్లే జలపాతాలు, ఫౌంటెయిన్లు.. ఇవి పర్యాటకులను ఆకట్టుకుని, నగర అందాన్ని పెంచేందుకు బల్దియా సృష్టించిన అందాలు. నిర్వహణ లోపంతో అందం పంచకుండా అధ్వానంగా మారాయి. అంతర్జాతీయ, జాతీయ స్థాయి కార్యక్రమాలప్పుడు తప్పించి వీటిని పూర్తిగా విస్మరిస్తున్నారు. ఒకప్పుడు దేశంలోనే అత్యధిక కొలనులు, ఉద్యానాలతో అగ్రస్థానంలో ఉన్న భాగ్యనగరమేనా అని సందర్శకులు పోయేలా కృత్రిమ జలపాతాలు చెత్తకుప్పలుగా మారాయి. అప్పుడెప్పుడో జీవవైవిధ్య సదస్సుకు చేపట్టిన మరమ్మతులే తప్ప ఫౌటెయిన్ల కోసం తీసుకున్న చర్యలు ఏవీ లేవు.

జలపాతాలను పట్టించుకోని బల్దియా ● చెత్తకుప్పలుగా దర్శనమిస్తున్న అందమైన స్థలాలు

హైదరాబాద్, న్యూస్‌టుడే

లిబర్టీ, ట్యాంక్‌బండ్, చార్మినార్, బల్దియా ప్రధాన కార్యాలయం, ఖైరతాబాద్, మాసబ్‌ట్యాంక్... ఇలా అన్ని చోట్లా చెత్తకుప్పల్లా దర్శనమిస్తున్నాయి. ఒకనాడు నగరానికి జాతీయ స్థాయిలో 'క్లీన్ అండ్ గ్రీన్' పురస్కారాలు రావడానికి ఇవి కూడా కారణమయ్యాయన్న విషయాన్ని బల్దియా మరచిపోవడం విచారకరం. గ్రేటర్ పరిధిలో దాదాపుగా 80 వరకు ఫౌంటెయిన్లు, జలపాతాలు ఉన్నాయి. వాటిలో 70 వరకు పనిచేయడం లేదు. నీటిని పంపింగ్ చేసే మోటార్లు ఎప్పుడో పాడయ్యాయి. బల్దియా ప్రధాన కార్యాలయానికి ఆనుకునే ఉన్న జలపాతాన్నే పట్టించుకోవడం లేదు. నాలుగేళ్ల క్రితం మాసబ్‌ట్యాంక్ వద్ద కొత్తగా నిర్మించిన ఫౌంటెయిన్‌ను ప్రారంభించిన నాటి జి.హెచ్.ఎం.సి. కమిషనర్ కృష్ణబాబు, నగరంలో 75 కొత్తవాటిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. టెండర్లను ఆహ్వానించక ముందే అటకెక్కించారు.



ట్యాంక్‌బండ్ మీద నీరు లేక బోసిపోయిన ఓ జలపాతం

తప్పించుకునే ధోరణి... జీవవైవిధ్యం, ఇంజినీరింగ్ విభాగాల మధ్య నిర్వహణ విషయంలో స్పష్టత కొరవడడంతో సమస్య తలెత్తుతోంది. ఈ వివాదాన్ని పరిష్కరించాల్సిన ఉన్నతాధికారులూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. మోటార్లను బిగించడం, ప్రహరీలను కట్టడం వంటి పనులు ఇంజినీరింగ్ విభాగంతో ముడిపెట్టడంతోనే సమన్వయం ఉండటం లేదు. ఇంజినీరింగ్ విభాగమే బాధ్యతలు చేపడితే బాగుంటుందని జీవవైవిధ్య విభాగం భావిస్తోంది. కాని ఉన్న పనులతోనే సతమతమవుతున్నామని ఇంజినీరింగ్ విభాగం అధికారులు స్పష్టం చేస్తున్నారు. రూ.5వేలు ఖర్చు చేస్తే కొత్తరూపు వచ్చే ఫౌంటెయిన్లను నెలలు, ఏళ్ల తరబడి వదిలేయడంతో మరమ్మతుల అంచనా వ్యయం లక్షలకు చేరుతోంది. సమన్వయ లోపం వల్ల సుమారు 70 ఫౌంటెయిన్లు, 5 జలపాతాలు నిర్వహణ లేక అందవిహీనంగా మారాయి. పైగా దోమలను సృష్టించే ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి.

వీటి సంగతి సరేసరి... ప్రధాన రహదారులకు సమీపంలో నిర్మించిన జలపాతాల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం, ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం మధ్యలో ఉన్న జలపాతానికి మోటారును సరిచేయాల్సి ఉంది. ట్యాంక్‌బండ్ చివరలోనిర్మించిన జలపాతం పరిస్థితి అలాగే ఉంది. వీటికి మరమ్మతు చేయించేందుకు రూ.50 వేల నుంచి లక్ష వరకు ఖర్చు చేస్తే ట్యాంక్‌బండ్ పరిసరాల అందం మరింత ద్విగుణీకృతమయ్యే ఆస్కారముంది. నిధులు ఉన్నా, మానవ వనరుల సమస్య కారణంగా నిర్వహణ తమకు కష్టసాధ్యమవుతోందని జీవవైవిధ్య విభాగం అధికారి ఒకరు చెప్పారు. ఇంజినీరింగ్ శాఖలో ఆ సమస్య లేదు కనుక నిర్వహణ బాధ్యతలను చేపడితేనే అర్థవంతంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.



ఇందిరాపార్కు ప్రవేశం వద్ద పనిచేయని ఫౌంటెయిన్

ప్రైవేటుకు ఇస్తే బల్దియాకు అవమానమే!

ఇటీవల కాలంగా ప్రైవేటురంగానికి పెద్దపీట వేస్తున్న బల్దియా, ఫౌంటెయిన్ల బాధ్యతలను వదిలించుకుంటుందేమోనని అనుమానాలు కలుగుతున్నాయి. ఉద్యానాలు, చిన్నపాటి పార్కుల్లో పచ్చదనాన్ని పెంచేందుకు జీహెచ్ఎంసీ ప్రైవేటు రంగాన్ని ఆశ్రయిస్తోంది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) పేరుతో పలు పార్కులను అప్పగిస్తోంది. ఫౌంటెయిన్లు, జలపాతాలనూ అలానే కట్టబెట్టుతారనే ప్రచారం ఉంది. దశ మారే అవకాశాలు ఉన్నా, మానవ వనరులు, యంత్రాంగం సంవృద్ధిగా ఉన్న బల్దియాకు ఇది అవమానమే. పైగా ప్రకటనలు సమకూర్చుకోవడానికి అవకాశం కల్పిస్తారు గనుక, జలపాతాల వల్ల కలిగే కనువిందు కోల్పోయే ఆస్కారముంది.

మ్యూజికల్ ఫౌంటెయిన్‌దీ అదే దారి...

ఇందిరాపార్కులో సందర్శకులను ఆకట్టుకునేది మ్యూజికల్ ఫౌంటెయిన్. రెండేళ్లకు పైగా ఇది పనిచేయడం లేదు. పంపింగ్ చేసే యంత్రాలు మొదలుకొని పైపులూ పాడయ్యాయి. ఈ ఒక్క యూనిట్‌ను మరమ్మతు చేయడానికి కనీసం రూ.1 లక్ష ఖర్చవుతుందని అంచనా. ఈ మొత్తాన్ని వెచ్చిస్తే, తిరిగి ఇందిరాపార్కు కళకళలాడే వీలుంది. పార్కు ప్రవేశంలోనే ఉన్న మరో ఫౌంటెయిన్ కూడా పనిచేయడం లేదు. దీనికి రూ.20-25 వేలు వెచ్చించాల్సి ఉంది.





ఓటరు కార్డు కావాలా.. కొన్ని నెలలు ఆగాల్సిందే!

కొత్త ఓటరు దరఖాస్తుదారా... లేదంటే మరో ప్రాంతానికి మారిపోయారా... అడ్రస్‌ప్రూఫ్ కోసం ప్రస్తుతం ఓటరుకార్డు తప్పనిసరయ్యిందా... మీ అవసరమేదైనా.. ఇప్పట్లో ఓటరుకార్డు పొందడం మాత్రం సాధ్యం కాదు... దీన్ని అధికారవర్గాలే స్పష్టం చేస్తున్నాయి. ఆన్‌లైన్‌లో లేదా సాధారణంగా ఓటరు దరాఖాస్తులు అందిస్తే కొద్దిరోజులకి ఓటరు కార్డు మన చేతికి అందడం తెలిసిందే. ప్రస్తుతం తొందరగా ఓటరుకార్డు చేతికి అందే పరిస్థితి లేదు. అసలు ఎప్పటికి అవి అందుతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. దీంతో చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- **నిలిచిపోయిన సేవలు...**
- **ఓటరు సమగ్ర సర్వే సందర్భంగా సైట్ నిలిపివేసిన అధికారులు**
- **లక్షలాది మందికి ఇబ్బందికర పరిస్థితి**

హైదరాబాద్, న్యూస్‌టుడే

ప్రధానంగా ఓటరుకార్డుని ఇంటి అడ్రస్, ఐడెంటీ ప్రూఫ్ తదితరాలుగా అడగడం సర్వసాధారణమైంది. దీంతో ఎక్కువ మంది ఈ కార్డు కోసం వెంపర్లాడుతున్న పరిస్థితి ఉంది. దాదాపు నెలకిందట అధికారులు ఓటరు కార్డు పొందడానికి అవకాశం లేకుండా సైట్ నిలిపివేశారు. దీంతో ఎప్పటికి ఓటరుకార్డులు పొందడానికి అవకాశం ఉంటుందో అంతుబట్టడం లేదు. ప్రధానంగా అర్బన్ నియోజకవర్గాల్లో ఓటర్ ఇన్‌టెన్సివ్ సర్వే జరుగుతోంది. ప్రధానంగా పట్టణ ఓటర్లకి సంబంధించి పెద్దఎత్తున నకిలీ ఓటర్లు ఉంటున్నారు. పట్టణాల్లో కొన్నాళ్లు ఒక ప్రాంతంలో నివాసముంటున్న వారు.. మరో ప్రాంతంలోని అద్దె ఇళ్లకు మారుతున్నారు. మళ్లీ దరఖాస్తు చేసుకొని కొత్త ఓటరుకార్డులు తీసుకుంటున్నారు. ఇలా ఒకే ఇంటి నెంబరుపై లెక్కకి మిక్కిలి ఓటర్లు నమోదైన పరిస్థితి ఉంటుంది. తాత్కాలికంగా గుడిసెలు వేసుకొని ఉంటున్న వారిని పార్టీలవారు పెద్దయెత్తున ఓటర్లజాబితాలో చేర్పించడం.. తరువాత వారి పనులు ముంగించుకొని వెళ్లిపోవడంతో ఆయా పేర్లు ఓటర్ల జాబితాలో పేరుకుపోయి ఉంటున్నాయి. జాబితా సవరణ అనేకమార్లు జరిగినా సక్రమంగా దర్యాప్తు జరక్క, సమగ్రంగా తొలగింపు లేక ప్రాంతంలో లేని వారి ఓట్లు అలాగే ఉండిపోతున్నాయి. మృతుల పేర్లదీ ఇదే పరిస్థితి. వీటన్నింటినీ అధిగమించడానికి ఎన్నికల సంఘం నడుంబిగించింది. ఓటరు జాబితా సమగ్ర సర్వే(ఇన్‌టెన్సివ్ రివిజన్)కు శ్రీకారం చుట్టారు. ప్రైవేటు ఏజన్సీల తరపున అదనంగా సిబ్బందిని నియమించడం, వారికి ట్యాబ్‌లు ఇచ్చి అప్పటికప్పుడు వివరాలు సేకరించడం, వాటిని అందులోనే నమోదుచేయడంతో ప్రక్రియ మొదలు పెట్టారు.

మూగబోయిన సైట్

ఓటరు జాబితా సమగ్ర సర్వే జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం కొత్త ఓటరు కార్డు పొందడానికి అవకాశం లేకుండా అధికారులు దాదాపు నెలకిందటే సైట్‌ని నిలిపివేశారు. ప్రస్తుతం ఇందులో ప్రజానీకం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశముంది. సంబంధిత అధికారులు, సిబ్బంది ఆ సైట్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి దర్యాప్తు చేసి ఓటుహక్కు ఇవ్వడానికి అవకాశం లేదు. జనం పంపిన దరఖాస్తులు ఏవీ అధికారులకు డిస్‌ప్లే కావు. దీంతో ఆ దరఖాస్తులు అలా పెండింగ్‌లో ఉండిపోతాయి. తిరిగి ఉన్నతాధికారులు ఆదేశిస్తేనే సైట్ ఓపెన్‌అయ్యే అవకాశముంది. ఓటరు జాబితా సమగ్ర సర్వే పూర్తయి అక్టోబరుకల్లా ప్రక్షాళన జరిగిన ఓటరు జాబితా(ఫైన్ పబ్లికేషన్) విడుదల చేయాల్సిఉంది. సిబ్బంది సరిపోను అందుబాటులో లేకపోవడం, సాంకేతిక సమస్యలతో ఈ ప్రక్రియలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోంది. అక్టోబరుకల్లా ఏ నియోజకవర్గంలోనైనా పూర్తవుతుందా.. అంటే సందేహాస్పదంగానే ఉంది.

ఇన్ని నెలలైతే చాలా కష్టం..

ఇప్పటికే సైట్ పనిచేయక నెల రోజులైంది. మరిన్ని నెలలు ఎదురుచూడాలంటే ప్రజలకు ఇబ్బందులు తీవ్రమయ్యే పరిస్థితి ఉందని అధికారులే ఒప్పుకొంటున్నారు. ఇప్పటికే చాలా మంది తమ కార్డులు ఎప్పుడు చేతికివస్తాయని కార్యాలయాలకి వచ్చి వెళుతున్నారని అంటున్నారు. వాస్తవానికి కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేవారికి. . కార్డులు తీసుకోవాలని భావించేవారికి సైట్ తెరిచిఉంచినా సమస్య ఉండదని చెబుతున్నారు. ఎటూ రివిజన్ జరుగుతుంది కాబట్టి కొత్తఓటర్ల దర్యాప్తు పనికూడా జరుగుతుంది.. అర్హులు స్థానికంగా ఉంటున్నారని తేలితే ఓటరు కార్డులు జారీ చేయడంలో తప్పేమీలేదని అధికారులు అభిప్రాయపడుతున్నారు. అనవసరంగా ఎక్కువ మంది ఓటరుకార్డుల కోసం ఎదురుచూసేలా చేయాల్సిన అవసరం లేదంటున్నారు.

వెసలుబాటుతో మార్పు ఇక సులువే

ఉదాహరణకి వరంగల్‌లో ఉంటున్న కుటుంబం నగరానికి వచ్చి నివాసం ఏర్పాటుచేసుకున్నారని అనుకుంటే.. వారు వరంగల్‌లో ఉన్న కార్డుల వివరాలు తెలిపితే చాలు సమగ్ర ఓటరు సర్వేలో భాగంగా స్థానిక నివాసముంటున్న అడ్రస్‌కి మార్పించుకునే వెసులుబాటు ఉంది. మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన పనిలేదు. ఇలా తెలంగాణ జిల్లాల్లో ఎక్కడ నివాసమున్న వారైనా వారు ఉంటున్న ప్రాంతానికి బదిలీ చేసుకోవచ్చు. కొత్తగా తీసుకొచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో ఇది సాధ్యమౌతుందని అధికారులు పేర్కొన్నారు. దీంతో అక్కడ ఓట్లు రద్దయి స్థానికంగా ఓట్లు అమల్లోకి వస్తాయని పేర్కొంటున్నారు. దీన్ని ప్రజానీకం వినియోగించుకోవాలని కోరుతున్నారు. ఎలాంటి దరఖాస్తు లేకుండా.. పాతకార్డుల వివరాలు చెప్పి కొత్త కార్డులు పొందడానికి అవకాశముందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో కొత్త కార్డుల ఆమోదానికి సైట్‌ని ఓపెన్ చేస్తే లక్షలాది మంది ప్రజానీకం లబ్ధిపొందుతారని అంచనాలు వేస్తున్నారు.



ఈనాడు, హైదరాబాద్

పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఆరాటపడటం అభిలషణీయమే. ఆ ఆరాటం పెద్దల్లో ఉన్నప్పుడే బుజ్జాయిలు ఉన్నతంగా రాణిస్తారు. చిన్నారుల్లో సృజనకు పదును పెట్టేలా ఉన్నప్పుడే అర్థం పరమార్థం. అలా కాదని తమ ఇష్టాలను పిల్లలపై బలవంతంగా రుద్దే ప్రయత్నాలు చేస్తేనే ఇబ్బందులు మొదలవుతాయి. ఆ క్రమంలో వారు ఇళ్ల నుంచి పారిపోవడమో, అంతకు మించిన అఘాయిత్యానికి పాల్పడటమో చోటు చేసుకుంటుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవలి కాలంలో తరచూ వెలుగు చూస్తున్న ఈ తరహా ఘటనలు తల్లిదండ్రులు జాగ్రత్త పడాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి.

వెన్నుతట్టు... చప్పట్లు కొట్టు!



- పిల్లల ఆసక్తులను బలవంతంగా నియంత్రించొద్దు
- అభిరుచుల్ని గుర్తించి ప్రోత్సహిస్తే సత్ఫలితాలు
- సున్నితంగా చెబితే సర్దుకుపోయే అవకాశాలు

తరాలు మారుతున్నాయి. పిల్లల స్వరాలూ మారుతున్నాయి. ఒకప్పుడు తమకు ఇష్టం ఉన్నా.. లేకపోయినా తల్లిదండ్రులు చెప్పిందే వేదంగా భావించేవారు చిన్నారులు. ఫలానా చదువు చదవాలని చెబితే తిరుగుండేది కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి వేరు. ఒకప్పటిలా తమ అభిరుచులను వారిపై రుద్దాలనుకునే ప్రయత్నాలు చాలా వరకు బెడిసి కొడుతున్నాయి. తమకు ఇష్టం లేకుంటే నిర్ద్వందంగా తోసిపుచ్చేందుకు వెనకాడటం లేదు. తాము ఎంచుకున్న మార్గంలో వెళ్లేందుకే ఆసక్తి చూపుతున్నారు. ఆ మార్గం సరికాదని తల్లిదండ్రులు వారిస్తున్నా వినకుండా మొండికేస్తున్న వారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఈక్రమంలో బాలల్ని సరైన మార్గంలో నడిపించే విషయంలో తల్లిదండ్రులు సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం కనిపిస్తోంది. వాస్తవానికి పిల్లల ఆసక్తిని, అభిరుచిని గుర్తించి ప్రోత్సహిస్తే సత్ఫలితాలకు అవకాశముంటుంది. ఇందుకోసం నిపుణులతో ఆప్టిట్యూడ్ టెస్ట్(అభిరుచి పరీక్ష) నిర్వహించి చిన్నారుల సామర్థ్యాలను అంచనా వేయొచ్చు. ఏ రంగంలో ముందుకెళ్తే రాణించేందుకు అవకాశముంటుందో ఆ పరీక్ష ద్వారా తెలుసుకోవచ్చు. చాలా సందర్భాల్లో ఇది జరగకపోవడం అనర్థాలకు దారి తీస్తుంది. తాము చెప్పిన మార్గంలో వెళ్లేందుకు నిరాకరిస్తున్నారనే ఆవేశంతో తల్లిదండ్రులు.. తమ ఆసక్తికి పెద్దలు విలువ ఇవ్వడం లేదనే ఆందోళనతో పిల్లల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంటోంది. కొన్నిసార్లు ఈ వైఖరి విషాదాంతమవుతోంది.

నిఘా అవసరం

ప్రస్తుత కాలంలో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు అంతర్జాలం, ఆండ్రాయిడ్ ఫోన్ల వినియోగంపై విపరీతంగా అవగాహన పెంచుకుంటున్నారు. వాటి వల్ల చదువుతోపాటు కెరీర్ విషయంలో చాలా విషయాల్నే సంగ్రహిస్తున్నా.. పెడదారిలో పయనించేందుకూ అవి దోహదం చేస్తున్నాయి. తాజాగా 'బ్లూవేల్' భూతం వణికిస్తున్న నేపథ్యంలో పిల్లల కదలికలపై నిఘా విస్తృతంగా ఉంచాల్సిన అవసరమేర్పడింది. విజ్ఞానాన్ని పెంచుకోవడంలో అంతర్జాలాన్ని వినియోగించుకోవడం తప్పనిసరే అయినా అది పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. అందుకే పిల్లలు అంతర్జాలంలో ఏఏ అంశాలను శోధిస్తున్నారని ఓ కంట కనిపెట్టడం అవశ్యంగా మారింది.



రూ.7.5 లక్షలతో అదృశ్యం

మహారాష్ట్రలోని పుణెకు చెందిన విద్యార్థినికి ఫ్యాషన్ డిజైనింగ్‌పై అమితమైన ఆసక్తి. తల్లిదండ్రులకు అది నచ్చకపోవడంతో ససేమిరా అన్నారు. మెడిసిన్ చదవాల్సిందేనని పట్టుబట్టారు. అంతే అమ్మాయి అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఇంట్లో నుంచి రూ. 7.5 లక్షలు తీసుకొని అదృశ్యమైంది. తల్లిదండ్రులు తెలిసిన అధికారి ద్వారా మహేశ్ భగవత్‌ను సంప్రదించి సహాయం కోరారు. ఆయన వివిధ రాష్ట్రాల్లో ఉన్న తన ఇంజినీరింగ్ బ్యాచ్‌మేట్లకు విషయాన్ని తెలిపి సహకారం తీసుకొన్నారు. విద్యార్థిని లోగడ చేసిన అంతర్జాల శోధనలను బట్టి అహ్మదాబాద్‌కు వెళ్లేందుకు సన్నద్ధమైనట్లు గుర్తించారు. షోలాపూర్ నుంచి అహ్మదాబాద్‌కు వెళ్లే రైళ్ల వివరాల గురించి ఆమె శోధించినట్లు తెలుసుకొని పోలీస్ బృందం షోలాపూర్ వెళ్లింది. అక్కడ లాడ్జిలో బస చేసిన ఆమెను పోలీసులు గుర్తించి తల్లిదండ్రుల వద్దకు తీసుకెళ్లారు. ప్రధాని నరేంద్రమోదీ స్వరాష్ట్రం గుజరాత్‌లో అహ్మదాబాద్ పెద్ద నగరం కావడం వల్ల మహిళలకు భద్రత ఉంటుందనే భరోసాతో అక్కడికి వెళ్లి తన అదృష్టం పరీక్షించుకోవాలని నిర్ణయించుకున్నట్లు విద్యార్థిని వెల్లడించింది.

ఆశయం పైలట్ .. ఐఐటీ శిక్షణ

మహారాష్ట్ర ఉస్మానాబాద్‌కు చెందిన విద్యార్థిని ఒకరు ఇంటర్‌తోపాటు ఐఐటీ శిక్షణ కోసం గతంలో నగరానికి వచ్చింది. దీపావళి సెలవుల సమయంలో ఆమె ఇంటికి వెళ్లలేదు. ఆందోళనకు గురైన తల్లిదండ్రులు తమకు గతంలో పరిచయమున్న రాచకొండ కమిషనర్ మహేశ్ భగవత్‌ను సంప్రదించారు. ఆయన సూచన మేరకు నల్లకుంట ఠాణాలో అదృశ్యం కేసు నమోదైంది. పోలీసుల దర్యాప్తులో విద్యార్థినికి ఐఐటీ శిక్షణ తీసుకోవడం ఇష్టం లేకున్నా తల్లిదండ్రుల బలవంతంపై నగరానికి వచ్చినట్లు తేలింది. ఆమెకు పైలట్ కావాలనే కోరిక అమితంగా ఉన్నట్లు గుర్తించారు. ఆమె అదృశ్యమైన రెండు రోజుల తర్వాత బెంగళూరులోని ఓ ఏటీఎం నుంచి డబ్బు డ్రా చేసినట్లు వెల్లడైంది. పోలీస్ బృందం అక్కడికెళ్లి సీసీ ఫుటేజీలను పరిశీలించినా ఫలితం లేకపోయింది. మైసూరులో పైలట్ శిక్షణ కేంద్రం ఉండటంతో అక్కడా ఆరా తీసినా ప్రయోజనం కనిపించలేదు. నాలుగు నెలల వరకు ఆమె ఆచూకీపై ఉత్కంఠ కొనసాగింది. అనంతరం ఆమె ఫేస్‌బుక్ ఖాతాను తిరిగి తెరవడంతో కొన్ని ఆధారాలు లభించాయి. ఆదిశగా దర్యాప్తు కొనసాగించి గోవాలోని ఓ మారుమూల హోటల్‌లో పని చేస్తున్న ఆమె ఆచూకీ కనుగొన్నారు. పైలట్ శిక్షణ కోసం చేతిలో డబ్బుల్లేక పోవడంతో పూట గడిచేందుకు అక్కడ పని చేస్తున్నట్లు తేలింది.

ఆ పద్ధతి కీలకం

తల్లిదండ్రులు తమ పిల్లల బాగునే కాంక్షిస్తారు. బిడ్డలు నలుగురిలో గుర్తింపు తెచ్చుకుంటే పొంగిపోతారు. ఆ క్రమంలో ఆసక్తిని, అభిరుచిని గౌరవించే విషయానికొచ్చేసరికే తేడాలొస్తున్నాయి. తాము సూచించిన కోర్సుల్లోనే చేరాలంటూ పెద్దలు హుకుం జారీ చేస్తున్నారు. ఒత్తిడి తట్టుకోలేక బాలలు ఇల్లు వదిలి పారిపోవడమో.. లేదంటే ఏకంగా ప్రాణాలనే తీసుకుంటున్నారు. అప్పటికిగానీ తమ ఆశల దీపం ఆరిపోయిందని పెద్దలు గ్రహించలేకపోతున్నారు. గతంలో తాము పడ్డ కష్టాలు బిడ్డలు పడకూడదనే ఉద్దేశంతో ఉన్నత చదువులు చెప్పించాలనుకోడంలో తప్పు లేకపోయినా.. ఆసక్తిని గుర్తించడంలో మాత్రం తప్పటడుగులే పడుతున్నాయని ఇటీవలి ఘటనలు రుజువు చేస్తున్నాయి. పిల్లల అభిరుచులు చాలా సందర్భాల్లో సరైనవి కాకపోవచ్చు. ఏదో అంశంపై ఆసక్తిని పెంచుకొని సరైన దారిని ఎంచుకోవడంలో పొరపడి ఉండొచ్చు. అలాంటపుడే పెద్దలు జాగ్రత్తగా వ్యవహరించాలి. ఎంచుకోబోయే దారి సరైనది కాదని సున్నితంగా వారికి అర్థమయ్యేలా చెప్పగలగాలి. తాము సూచించిన దారిలో భవిష్యత్తు ఎంత ఉజ్వలంగా ఉంటుందో చాటాలి. నిపుణులతో కౌన్సెలింగ్ చేయించాలి. అలా చేస్తే అధిక శాతం పిల్లలు తప్పకుండా మారే అవకాశముంటుంది. మొండిగా పిల్లల ఆసక్తిని తుంచివేసే ప్రయత్నం చేస్తే దుష్పరిణామాలు పొంచి ఉంటాయి. తాజాగా కుషాయిగూడకు చెందిన సాయిసుజన్ తన క్రికెట్ ఆసక్తిని అంగీకరించరేమో అనే అనుమానంతో ముంబయికి పారిపోయాడు. రాచకొండ కమిషనర్ మహేశ్ భగవత్ ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించడంతో 70 రోజుల తర్వాత అతడి ఆచూకీ కనిపెట్టగలిగారు.



సామర్థ్య పరీక్షతో భవిత ఉజ్వలం

- మహేశ్ భగవత్, రాచకొండ కమిషనర్

ఇటీవలికాలంలో వెలుగుచూస్తున్న పలు ఘటనలు తల్లిదండ్రులు, పిల్లల మధ్య అంతరాల్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల ఆసక్తిని, అభిరుచిని గుర్తించి ప్రోత్సహించడమే కీలకం. ప్రొఫెషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ చేయించడం వల్ల అది సాధ్యమవుతుంది. అలా చేయడమే ఉభయకుశలోపరిగా ఉంటుంది.

నిల్చోలేక నీరసం

నిమ్స్‌లో సుదీర్ఘ నిరీక్షణ

ఈనాడు, హైదరాబాద్

నిమ్స్‌లో ప్రవేశపెట్టిన కొత్త సాఫ్ట్‌వేర్ రోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. వివిధ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చిన వారు గంటల తరబడి వరుసల్లో నిల్చుని తమ వంతు కోసం నిరీక్షించారు. వృద్ధుల అవస్థలు అన్నీఇన్నీ కావు. సాధారణ రోజుల్లో ఉదయం 8 గంటలకు ఓపీ ప్రారంభమై 12.30 గంటలకు అంతా ఖాళీ అయిపోతుంది. రోగులు తిరుగుముఖం పడుతుంటారు. బుధవారం మాత్రం ఆసుపత్రిలో ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. మధ్యాహ్నం మూడు గంటలు దాటినా ఓపీల్లోనే రోగులు వేచిఉండాల్సి వచ్చింది. రద్దీకి అనుగుణంగా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయడంలో అధికారుల లోపం స్పష్టంగా కనిపించింది. ధర్మాసుపత్రి దగ్గరా ఇలా ఉండదని కొందరు అసహనానికి గురవడం కనిపించింది.

నిమ్స్‌లో సేవలను పూర్తిగా ఆన్‌లైన్ చేసేందుకు కసరత్తు సాగుతోంది. సిడాక్ సంస్థ ఈ కొత్త సాఫ్ట్‌వేర్‌ను సమకూర్చింది. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి ఆన్‌లైన్ సేవలు ప్రవేశపెట్టారు. అమలుకు పకడ్బందీ ప్రణాళిక లేకపోవడంతో రోగులు తీవ్ర అగచాట్లు పడ్డారు. సాధారణ రోజుల్లో వేయి పైగా అవుట్ పేషెంట్లు వస్తుంటారు. సోమ, మంగళ, బుధవారాల్లో అదనంగా 300-500 వరకు ఈ సంఖ్య పెరుగుతుంది. పైగా ఆయా రోజుల్లో కొన్ని సూపర్‌స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉండటం రద్దీకి ఒక కారణం. వెల్లువలా రోగులు రావడంతో ఓపీ కౌంటర్లు అన్నీ గంట వ్యవధిలోనే కిక్కిరిసిపోయాయి. గతంలో నిర్ణీత రుసుం, పేరు, సంబంధిత విభాగం పేరు చెబితే చాలు వెంటనే ఓపీ కార్డు మంజూరు అయ్యేది. కొత్త సాఫ్ట్‌వేర్ నేపథ్యంలో రోగుల సమగ్ర సమాచారం సేకరించాల్సిన అవసరం తలెత్తింది. ఒక్కో రోగికి 7-10 నిమిషాల సమయం పట్టడంతో వెనుక వచ్చే రోగుల తాకిడి అంతకంతకూ పెరిగిపోయింది.

అందుబాటులో సమాచారం...

- కొత్త సాఫ్ట్‌వేర్ ప్రవేశపెట్టడంతో రోగుల వివరాలన్నీ ఇక నుంచి కంప్యూటర్‌లో నిక్షిప్తమవుతాయి. పేరు, ఊరు ఇతరత్రా సమాచారం అందుబాటులో ఉంటుంది. ముమ్ముందు ఆధార్‌కార్డు నంబరునూ పొందుపరుస్తారు.
- రోగ నిర్ధారణ పరీక్షలు, వైద్య సేవల రికార్డులు అన్నీ ఆన్‌లైన్‌లో లభ్యమవడం వల్ల భవిష్యత్తులో మళ్లీ ఆసుపత్రికి వచ్చినప్పుడు రోగి పాత చరిత్ర మొత్తం వైద్యుల ముందు ఉంటుంది.
- ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న వెంటనే ప్రతి రోగికి సీఆర్ నంబరు కేటాయిస్తారు. పదేళ్ల తర్వాత మళ్లీ వచ్చినా సరే ఈ నంబరు కంప్యూటర్‌లో నమోదు చేస్తే చాలు... గతంలో అక్కడ పొందిన చికిత్స వివరాలన్నీ కంప్యూటర్ తెరపై ప్రత్యక్షమవుతాయి.
- ప్రతి రోగి సెల్‌ఫోన్ నంబరునూ నమోదు చేస్తున్నారు. భవిష్యత్తులో వారికి అవసరమైన చికిత్సలు, ఔషధాలు గురించి ఎస్ఎంఎస్ రూపంలో సమాచారం ఇచ్చేందుకు వీలు కలుగుతుంది.

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

వృక్షశాస్త్రం

ప్రతిభ

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజలేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్కల స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ- I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు | మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.
★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మోటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్ష శాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

Q&A Award, Reward మధ్య తేడా..?



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja staked Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was to be punished.
3) He is liable to be punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted to be a patriot.
2) You have to develop proper instructions to be given to it.
3) They are to be get the same place.
4) Two chlorine atoms has to be an s-p bond.
5) To be or not to be is the problem.
6) Do you like to be let alone?



7) Cause to be done.
8) Right to be elected and hold office.
9) If the United Nations is to be a universal organisation in the true sense.
10) Who are accepted to be a legal personality.
11) The proposition seems to be unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer

- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and also the Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేకపోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are awards. Rewards are things given to people for their particular achievements.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja

Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) While her sister was singing, she was dancing.


Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.

హాయ్! బుజ్జీ!!



మలేషియా

మలేషియా...
మనకు తెలిసిన పేరే... మరి తెలియని
ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!

✤ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

✤ పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

✤ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

✤ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

✤ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందిందీ దేశం.

✤ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

✤ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

✤ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!

విదేశం... విశేషం!





దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహాసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్

జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.



✤ ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ✤ ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



✤ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్టు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

✤ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలాలంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

✤ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

✤ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాభాలో ఉంది. అది అలోకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

✤ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

✤ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- జి.డి.ఆర్. పట్నాయక్, ఖమ్మం

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- బి. రాజేశ్వర్, పొన్కల్

ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారిపోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.

- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)



మన శక్తి కన్నా
చాలా సార్లు సహనం
మంచి ఫలితాల్ని ఇస్తుంది
- ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Qualification = యోగ్యత
- నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!

టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!

- పి.వి.రమణకుమార్, చిలకలూరి పేట


అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH			
2. FOREHEAD			
3. WORM			

- ఎం.వి.కృష్ణసమీరా, బెంగళూరు

అక్షరాలా బొమ్మ



జవాబులు: **చిలిపి ప్రశ్న:** మొదటి అక్షరం! **అవే పదాలు :** 1. నునుపు 2. నుదురు 3. పురుగు

'సీపీఎస్ రద్దు చేసేవరకు నిరసనలు తప్పవు'



గోడ పత్రిక విడుదల చేస్తున్న టీటీఎఫ్ నాయకులు

గజ్వేల్ అర్బన్ : సీపీఎస్ విధానం రద్దు చేయడంతోపాటు పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ 'జాక్టో' ఆధ్వర్యంలో ఈనెల 28న అన్ని జిల్లాల్లో ఉపాధ్యాయ, ఉద్యోగులు నల్ల బాడ్జీలతో నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించడంతోపాటు కలెక్టర్లకు వినతిపత్రాలను సమర్పించాలని తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ (టీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రాంచంద్రం కోరారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని పర్యవేక్షక భవనం ఆవరణలో 'ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గోడపత్రికను సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం (28న) టీఎన్జీవో భవనం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 1న పింఛన్ విఘాత దినంగా ప్రకటిస్తూ ఆ రోజున ఉపాధ్యాయ, ఉద్యోగులంతా సామూహిక సెలవుతో ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర నిరసనకు సమాయత్తం కావాలని, అన్ని స్థాయిల పోరాట కార్యక్రమాలలో సమైక్య సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు భూమయ్య, నర్సింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులు, జిల్లా కార్యదర్శి జె.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నర్సింహరావు, నాయకులు పర్వతం నర్సయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈష).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ. 6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ. 8:00, 12:30, రా. 8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, 10:30, సా. 4:00, రా. 7:00)
- ★ డా.ఈటీవీ - (ఉ. 9:30, 11:00, మ. 3:30, సా. 6:30)
- ★ మానస (ఉ. 10:00, మ. 12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ. 2:00)
- ★ ఆయుష్ (మ. 2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా. 9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా. 9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: కాలాంతకులు (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: అపురూపచిత్రాలు: నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) – ప్రాన్స్ తెంపుర & యెకిసాబ్బ చికెన్ నూడుల్స్, ఉ.9.30: గోరుముద్దలు – టమాటో కోకోనట్ సూప్, ఉ.11.00: బాబాయ్ హోటల్ – వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, ఉ.11.30: సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ & అవకాడొ చపాతీ రోల్, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: అతిథి - ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా చెఫ్ - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – సఫేద్ చికెన్, మ.3.30: మా ఊరి రుచులు – బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, సా.5.00: స్నాక్స్ – బ్రెడ్ దహీ వడ, రా.7.00: మమ్మీస్ కిచెన్ – జొన్న దోస, రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) – మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – అవకాడొ క్రేప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది? సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: **ప్రసన్న గణపతి సిదూ దేవాలయం, ఓమాహా, అమెరికా,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి, 09-30 యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360°, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: **శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది?** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి, 09-30 యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: అఆ, **మధ్యాహ్నం:** 12-00 ఈవెంట్ – అప్సరా అవార్డ్స్ రిపీట్, 03-00 సినిమా: శ్రీమంతుడు, **సాయంత్రం:** 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్- 2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

మా — ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/ం సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్తా మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని — ఉదయం: 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

HBO — ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **మధ్యాహ్నం:**01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, **సాయంత్రం:** 05-08 సూసైడ్ స్క్వాడ్, **రాత్రి:** 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

STAR MOVIES — ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్, **మధ్యాహ్నం:** 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, **సాయంత్రం:**04-50 టామ్ యమ్ గూంగ్ 2, **రాత్రి:**07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

WB — ఉదయం: 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, **మధ్యాహ్నం:** 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, **సాయంత్రం:** 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్‌ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

Z CINEMA — ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, **మధ్యాహ్నం:** 02-31 వివాహ్, **సాయంత్రం:** 06-04 ధమాల్, **రాత్రి:** 09-00 ఫిర్ హేరా ఫేరీ.

ఆరుతడి వరి సాగులో మెలకువలు

ఈ సేద్య విధానంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలు, పరిశీలించుకొని లాభనష్టాలు బేరీజు వేసుకొని రైతులు అవలంబించాల్సి ఉంటుందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పద్ధతి నాటు వేసే పద్ధతి కన్నా ముందు రైతులందరూ ఆచరించిన పాత విధానమే. ప్రస్తుతం సాధారణ పద్ధతిలో వరి సాగు చేయాలంటే నీటి వనరులైన చెరువులు, కాలువల నుండి నీటి కోసం ఎదురు చూడటం, కూలీల డిమాండ్ ఎక్కువగా ఉండటం, నారు ముదిరిపోవటం వంటి సమస్యలు తీవ్రమవుతుండటం వల్ల ఏరోబిక్ వరి సాగు ప్రాముఖ్యత సంతరించుకుంది.

ఆరుతడి వరి సాగు వలన లాభాలు

- ★ విత్తన మోతాదు ఎకరానికి 10 నుంచి 12 కిలోలు సరిపోతుంది.
- ★ నాటు వేసే పద్ధతి లేకపోవటం వలన కూలీల ఖర్చు తగ్గుతుంది.
- ★ తొలకరి వర్షాలను వినియోగించుకొని విత్తనాన్ని సకాలంలో విత్తుకోవచ్చు. పైరు సాధారణ పద్ధతిలో కన్నా పదిరోజులు ముందుగానే కోతకు వస్తుంది. సాధారణ పద్ధతి కన్నా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంది. మొక్కలకు గాలి, వెలుతురు ధారాళంగా సోకి చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సుడిదోమ, పాముపొడ తెగులు ఈ విధానంలో ఆశించవు.
- ★ ఈ విధానంలో ముఖ్యమైన వెసులుబాటు ఏమిటంటే వర్షాలు సమృద్ధిగా కురిసి, నీటి వనరులు నిండగానే మడిలో నీరు నిలవ గట్టి మాములు పద్ధతికి మార్చుకోవచ్చు
- ★ మొలకగా పెరిగి కోత వరకు ఉంటుంది. కాబట్టి స్థాన బలంతో మొక్క ఆరోగ్యంగా, బలంగా పెరిగి పైరుపై పడిపోదు. బెట్టకు గురయ్యే అవకాశాలు తక్కువ.
- ★ దమ్ము అవసరం ఉండదు. కాబట్టి నేల భౌతికస్థితి మార్పులకు గురికాదు. సల్ఫైడ్ ఇంజూరి తలెత్తే అవకాశం ఉండదు. అంతేకాక నీరు నిల్వ ఉండదు. వాతావరణంలోని మీథేన్, నైట్రస్‌ఆక్సైడ్ వంటి హానికర విషవాయువులు ఉత్పత్తి కావు.
- ★ ఖరీఫ్‌లో సకాలంలో పంట కోతలు పూర్తవుతాయి. రబీలో సకాలంలో ఇతర ఆరుతడి పంటలు విత్తుకోవచ్చు



ఆరుతడి వరి సాగులో అవరోధాలు

- ★ విత్తనం మొలిచిన తొలిదశలో వర్షాల మధ్య అంతరం ఎక్కువగా ఉంటే లేత మొక్కలు చనిపోయి, పొలంలో ఖాళీలు ఏర్పడతాయి. అంతేకాక వర్షాభావ పరిస్థితుల్లో బెట్టకు గురి అవుతాయి. ఇలాంటి సందర్భాల్లో పిచికారీ ఎరువులు మంచి ఫలితాన్ని ఇస్తాయి
- ★ ఆరుతడి వరి సాగు పద్ధతిలో ఇనుము ధాతులోపం ఎక్కువగా వస్తుంది. ఈ లోపాన్ని గుర్తించి అన్నభేధి పిచికారీతో సవరించుకోవాలి. లేదంటే పిలకల సంఖ్య తగ్గిపోతుంది
- ★ మరో ప్రధానమైన సమస్య కలుపు. ఈ విధానంలో కలుపు సమస్య చాలా ఎక్కువ. విత్తిన వెంటనే 35 గ్రాముల ఆక్సాడయార్జిల్ కలుపు మందును గానీ, విత్తిన 34 రోజుల లోపల 80 గ్రాముల పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్‌ను గానీ 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పిచికారీ చేయాలి. మొలిచిన 20 రోజుల లోపు కలుపు ఎక్కువగా ఉంటే ఎకరాకు 80 -100 మి.లీ. బిస్‌పైరిబ్యాక్ సోడియంను పిచికారీ చేసి అన్ని రకాల కలుపు మొక్కలను సమర్థవంతంగా నిర్మూలించవచ్చు
- ★ చౌడు భూములలో ఈ విధానం అమలు చేయలేం.

– న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు

కౌలు రైతులు రుణ అర్హత కార్డులు పొందాలని మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా ఎవరైనా రైతులు ఇతరుల భూమిని కౌలు, బటాయి పైన సాగు చేస్తే గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి ఆర్జీ ఇస్తే దానిని పరిశీలించిన తదుపరి మండల తహసీల్దారు కౌలుదారుకు రుణ అర్హత కార్డును మంజూరు చేస్తారు.

- ★ ఈ కార్డు పొందిన కౌలుదారు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంట నష్టపరిహారం, వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీ పనిముట్లు, బ్యాంకులో పంట రుణం పొందవచ్చు.
- ★ ఈ కౌలుదారు రుణ అర్హత కార్డు ఒక పంట కాలానికి మాత్రమే వర్తిస్తుంది. రెండో పంట కొరకు నవీకరణ చేయించుకోవచ్చు.
- ★ భూమి యాజమాని, కౌలుకు భూమిని ఇవ్వడం వల్ల, భూమి పై కౌలుదారుకు ఎటువంటి యాజమాన్య హక్కులు వర్తించవు.
- ★ కౌలు రుణ అర్హత పత్రం ద్వారా రైతు తన పంటను మార్కెట్‌లో విక్రయించడానికి వీలవుతుంది.
- ★ కౌలుదారు బ్యాంకు ద్వారా పంట రుణం పొందుటకు అర్హుడు. పంట భీమా కౌలుదారునికే వర్తిస్తుంది.
- ★ ఈ కార్డు పొందటానికి గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్

చరిత్రకెక్కని నెత్తుటి గాథకు 69 ఏళ్లు..



గ్రామంలోని ఎత్తైన అమరవీరుల బురుజు

దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చిన రోజయితే.. తెలంగాణ ప్రాంతానికి 1948 సెప్టెంబరు 17న విమోచన కల్గిన రోజు. స్వాతంత్ర్యం వచ్చిన 13 నెలల 13 రోజులకు తెలంగాణ ప్రాంతానికి విముక్తి కల్గింది. ఈ 13 నెలల పాటు తెలంగాణ ప్రాంతం నిజాం నవాబు బానిస పాలనలో కొనసాగింది. నాటి నిజాం పాలనలో తెలంగాణలోని పలు గ్రామాల్లో చోటు చేసుకున్న రజాకార్ల దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాడి బలైన బైరాన్‌పల్లి సమరయోధుల దీనగాథ.. వీరగాథగా చరిత్ర పుటలకెక్కింది. తెలంగాణ సాయుధ పోరాటానికి ఊపిరి లూదిన బైరాన్‌పల్లిలో 1948 ఆగస్టు 27న ఒకే రోజు గ్రామానికి చెందిన 96 మంది పోరాట యోధులను వరసగా నిలబెట్టి నిజాం సైన్యాధ్యక్షుడు ఖాసీం రజ్వి సారథ్యంలో రజాకార్లు కాల్చిచంపారు. నిజాం సైన్యాన్ని ముచ్చెమటలు పట్టించిన పోరాట యోధులు అమరులయ్యారు. అమరుల త్యాగాలు, వారి శౌర్యాలను తలుచుకునే సమయం రానే వచ్చింది. నేడు ఆదివారం అమరుల సంస్మరణ దినం. వారి త్యాగాలకు జోహార్లు అర్పించే సమయం. నాటి రజాకార్ల రాక్షస కృత్యాలకు వ్యతిరేకంగా గ్రామాల్లో ఏర్పడిన గెరిల్లా రక్షణ దళంలోని పోరాట యోధుడు బైరాన్‌పల్లి నివాసి అయిన చల్ల చంద్రారెడ్డి రజాకార్ల దుశ్చర్యలను, వాటిని ప్రతిఘటించిన గ్రామస్థుల శౌర్యాలను కళ్లకు కట్టినట్లు 'న్యూస్‌టుడే'కు వివరించాడు. నాటి వీరుల త్యాగాలు ఆయన మాటల్లోనే విందాం... కాదు చూద్దాం.

● రజాకార్ల దుశ్చర్యలను ఎదురించిన గ్రామస్థులు
● నేడు బైరాన్‌పల్లి అమరుల సంస్మరణ దినం

న్యూస్‌టుడే, మద్దూరు, చేర్యాల



చల్ల చంద్రారెడ్డి,

నిజాం సైన్యాధ్యక్షుడు ఖాసిం రజ్వీ సారథ్యంలో రజాకార్లు అప్పట్లో యథేచ్ఛగా తెలంగాణలోని గ్రామాలపై పడి చందాల పేరుతో ప్రజల నుంచి డబ్బు వసూలు చేస్తూ అరాచకాలు సృష్టించేవారు. మద్దూరు, లద్నూరు, సలాఖపూర్, రేబర్తి గ్రామాల్లో ముస్లింలు అధిక సంఖ్యలో ఉండటంతో ఆ గ్రామాలను రజాకార్లు కేంద్రాలుగా చేసుకొని చుట్టుపక్కల గ్రామాలపై దాడులు చేస్తూ సంపదను దోచుకునేవారు. దీంతో రజాకార్ల అరాచకాలను ఎదిరించడానికి గ్రామాల్లోని యువకులంతా కలిసి ఆయా గ్రామాల రక్షణ దళాలుగా ఏర్పడ్డారు. బైరాన్‌పల్లి, కూటిగల్, లింగాపూర్, దూల్మిట్టలో ఏర్పడిన రక్షణ దళాలు బైరాన్‌పల్లిని కేంద్రంగా చేసుకొని ఎప్పటికపుడు రజాకార్ల దాడులను తిప్పికొట్టేవారు. దీంతో బైరాన్‌పల్లి, కూటిగల్, లింగాపూర్, దూల్మిట్ట గ్రామాలపై రజాకార్ల దృష్టిపడి 1948లో లింగాపూర్, దూల్మిట్ట గ్రామాలపై దాడులు చేసి తగులబెట్టారు. దోపిడీచేసిన సంపదతో రజాకార్లు తిరిగి వస్తున్న క్రమంలో బైరాన్‌పల్లి సమీపంలోకి రాగానే వారిపై సమరయోధులు దూబూరి రాంరెడ్డి, ముకుందరెడ్డి, మురళీధర్‌రావు నాయకత్వంలో గ్రామ రక్షణ గెరిల్లా దళాలు రజాకార్లపై దాడిచేసి దోచుకున్న సంపదను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనతో రజాకార్లు బైరాన్‌పల్లిపై మరింత కసి పెంచుకున్నారు. బైరాన్‌పల్లిపై ఏ సమయంలోనైనా రజాకార్లు దాడులు చేయవచ్చని భావించిన గ్రామస్థులు గ్రామం చుట్టూ కోటగోడను కట్టి గ్రామ నడిబొడ్డులో ఉన్న ఎత్తైన బురుజును స్థావరంగా చేసుకున్నారు. అనుమానం కలిగిన వ్యక్తులు కనిపిస్తే చాలు బురుజుపై ఉన్న ముగ్గురు వ్యక్తులు నగారా మోగించేవారు. 1948లో రజాకార్లు బైరాన్‌పల్లిపై మొదటిసారి దాడికి ప్రయత్నించగా బురుజుపై ఉన్న ముగ్గురు కాపలాదారులు నగారా మోగించారు. దీంతో గ్రామస్థులు సొంతంగా తయారు చేసుకున్న నాటు తుపాకులతో బురుజుపై నుంచి రజాకార్లపై కాల్పులు జరపడంతో ఈ కాల్పుల్లో 10 మంది రజాకార్లు నేలకొరిగారు. అప్పటినుంచి రజాకార్లు, నిజాం ప్రభుత్వం బైరాన్‌పల్లిపై ప్రత్యేక దృష్టి సారించింది. అప్పటి భువనగిరి డిప్యూటి కలెక్టరు హాషీం బైరాన్‌పల్లి వాసులను తిరుగుబాటు దారులుగా భావించి గ్రామంపై రెండోసారి దాడి చేయడానికి సిద్ధపడ్డాడు. దీన్ని గుర్తించిన గ్రామస్థులు ఒక్కసారిగా బురుజుపై నుంచి కాల్పులు జరిపారు. గ్రామస్థుల ఫిరంగి తూటాలకు రజాకార్లు ఎదురు నిలువలేకపోయారు. ఈ పోరాటంలో మరో 40 మంది సైనికులు చనిపోగా నలుగురు గ్రామస్థులు నేలకొరిగినట్లు



అమరుల స్తూపం

చంద్రారెడ్డి తెలిపాడు. ఈ సంఘటనతో కోపోద్రిక్తుడైన డిప్యూటి కలెక్టరు హాషీం హైదరాబాద్ నుంచి పెద్ద సంఖ్యలో 500 మంది సైనికులను రప్పించి బైరాన్‌పల్లిపై మూడోసారి దాడికి సిద్ధపడ్డాడు. 1948 ఆగస్టు 27న తెల్లవారుజామున ఊరంతా నిశ్శబ్దంగా ఉన్న సమయంలో ప్రజలంతా నిద్రలో ఉండగా నిజాం సైనికులు దాడికి దిగారు. ఆ సమయంలో బహిర్భూమికి వెళ్లిన గ్రామస్థుడు వెంకటనర్సయ్య రజాకార్లను గమనించి ఒక్కసారిగా కేకలు వేయటంతో వెంటనే బురుజుపై ఉన్న కాపలాదారులు నగారా మోగించారు. రజాకార్లు బురుజు పైకి కాల్పులు జరపడంతో బురుజుపై ఉన్న గెరిల్లా దళ సభ్యులు మోటం రామయ్య, పోచయ్య, బలిజ భూమయ్యలు మృతిచెందారు. సైనిక ఫిరంగి తూటాలకు బురుజుపై ఉన్న మందు గుండు సామగ్రికి నిప్పంటుకొని ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో బురుజుపై రక్షణ కరవైంది. సైనికులు గ్రామంలోకి చొరబడి కనిపించిన ప్రతి ఒక్కరిని కాల్చి చంపారు. బురుజు వద్దకు చేరుకున్న రజాకార్లు బురుజుపైన తలదాచుకున్న 40 మంది గ్రామస్థులను కిందికి దించి వారిని తాళ్లతో లెంకలు కట్టి వరసగా నిలబెట్టి కిరాతకంగా కాల్చిచంపారు. ఇళ్లలోకి ప్రవేశించి మహిళలను వివస్త్రలను చేసి పైశాచిక ఆనందంతో వారి భర్తల మృతదేహాల చుట్టూ బురుజు ముందే బతుకమ్మలు ఆడించారు. గ్రామంలో పట్టుబడిన 56 మంది యువకులను బంధించి ఊరి బయటకు తీసుకొచ్చి కాల్చిచంపి మృతదేహాలను పాత బావిలో పడేసినట్లు చంద్రారెడ్డి కన్నీటి పర్యంతమయ్యాడు. మూడుసార్లు రజాకార్లు జరిపిన దాడుల్లో బైరాన్‌పల్లి, కూటిగల్, లింగాపూర్ గ్రామాలకు చెందిన మొత్తం 116 మంది గ్రామస్థులు మృతిచెందినట్లు చెంద్రారెడ్డి తెలిపాడు. ఇదే సమయంలో రజాకార్లు కూటిగల్‌లో మరో 25 మందిని ఆ ఊరిబయట గల ఊడల మర్రివద్దకు తీసుకొచ్చి వారికి లెంకలు కట్టి కాల్చిచంపినట్లు ఆయన తెలిపాడు. జలియన్ వాలాబాగ్ దురంతాన్ని తలపించే ఇంతటి దారుణం అధికారికంగా చరిత్ర పుటల్లోకి ఎక్కక పోగా ఆ మారణహోమంలో అసువులు బాసిన సమర యోధుల కుటుంబాలు నేడు రెండు పూటలా తిండికి నోచుకోవడం లేదని చంద్రారెడ్డి గద్గద స్వరంతో కన్నీరు కార్చాడు. ప్రభుత్వాలు స్పందించి వీరమరణం పొందిన యోధుల కుటుంబాలకు చివరి ఘడియల్లోనైనా పింఛన్ మంజూరు చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలన్నారు నాటి యోధుల త్యాగాలకు స్ఫూర్తిగా గ్రామస్థులు ప్రస్తుతం బైరాన్‌పల్లిని 'వీర' బైరాన్‌పల్లిగా పేరు మార్చుకున్నారు.

పింఛన్ కోసం ఎదురుచూస్తున్నాం

– జంగిటి లచ్చమ్మ, సమరయోధురాలు



రజాకార్ల దుశ్చర్యలకు బలైన మహిళలకు ఇప్పటి వరకు ప్రభుత్వ పరంగా ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదు. యోధులకు దక్కే గౌరవ మర్యాదలు దక్కడం లేదు. త్యాగాలు చేసిన యోధుల కుటుంబాలకు సామాజికంగా, ప్రభుత్వపరంగా గుర్తింపు లేదు. ఎప్పటికైనా పింఛన్ రాకపోతుందా..అనే గంపెడాశతో నాలాంటి ఎంతో మంది బాధిత మహిళలు ఏళ్లతరబడి కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నాం. రజాకార్ల అరాచలకు నేనూ బాధితురాలినే. పింఛను మంజూరుకు కోసం రూ. వేలు ఖర్చుచేస్తున్నా ఏ ప్రభుత్వం యోధుల కుటుంబాలను ఆదుకోలేకపోతుంది. వీరుల త్యాగాలను గుర్తించి ప్రభుత్వం వారి కుటుంబాలకు ఆర్థికపరంగా ఆసరా కల్పించి చేయూతనందించాలి. ఆలాంటపుడే యోధుల త్యాగాలకు గుర్తింపు ఉంటుంది.

స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలి

– ఇమ్మడి ఆగంరెడ్డి, సమరయోధుల సంఘం అధ్యక్షుడు



తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లతో పోరాడి ప్రాణత్యాగాలు చేసిన వీరుల త్యాగాలకు గుర్తింపుగా ప్రభుత్వం వారి పేరున గ్రామంలో 'స్మారక చిహ్నం' ఏర్పాటు చేసి బైరాన్‌పల్లిని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. ప్రజాప్రతినిధులు నామమాత్ర సంస్మరణలు జరపకుండా యోధుల త్యాగాలను భవిష్యత్తు తరానికి తెలిసేలా బైరాన్‌పల్లి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రతి సమరయోధుల కుటుంబాలకు పింఛన్ మంజూరు అయ్యేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. యోధుల త్యాగాలకు గుర్తింపు కల్పించాలి.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

– గొర్ల కొమురయ్య, సమరయోధుడు



పదిహేనేళ్లుగా గ్రామానికి వచ్చి అమరులకు నివాళులు అర్పించి వెళ్తున్న ఎంతో మంది ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఇచ్చిన హామీలు ఇంతవరకు ఏ ఒక్కటి అమలు కాలేదు. అధికారంలో ఉన్నవారు, ప్రతిపక్షంలో ఉన్న వివిధ పార్టీల నాయకులు ప్రతిసారి బైరాన్‌పల్లికి వచ్చి హామీలు ఇస్తున్నారే తప్ప వాటిని అమలు చేయడం లేదు. ఎంతో మంది యోధుల కుటుంబాలు ఏళ్ల తరబడి పింఛను కోసం చివరి ఘడియల వరకు ఎదురుచూస్తూ కళ్లు మూస్తున్నారు. అయినా పైరవీకారులకే తప్ప అర్హులైన వారికి పింఛన్లు రావటం లేదు. పార్టీల నాయకులు ఓటు బ్యాంకు కోసం, పరామర్శలకే పరిమితమవుతున్నారే తప్ప వారి వల్ల ఏ ఒక్క యోధుని కుటుంబానికి ప్రయోజనం చేకూరటం లేదు. సమైక్య రాష్ట్రంలో గుర్తింపురాని బైరాన్‌పల్లి ఘటనను తెలంగాణ ప్రభుత్వమైనా గుర్తించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి.

కాలువల నిర్మాణానికి భూసేకరణ

ముద్దాపూర్(కొండపాక): కొండపోచమ్మ జలాశయానికి మల్లన్నసాగర్ నుంచి నీటిని తరలించేందుకు కాలువల నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైంది. మండలపరిధి కుకునూరుపల్లి పంచాయతీ మధిర ముద్దాపూర్ శివారు నుంచి రెండు కాలువల నిర్మాణానికి 129.01 ఎకరాల భూమి అవసరం అవుతుందని, ఈ మేరకు భూసేకరణ జరుపుతామని కొండపాక తహసీల్దార్ ఆరీఫా తెలిపారు. మంగోలు నుంచి ముద్దాపూర్ మీదుగా 90.07 ఎకరాలు మొదటికాలువ నిర్మాణానికి, తిప్పారం శివారు నుంచి ముద్దాపూర్ మీదుగా రెండో కాలువకు 38.34 ఎకరాల భూమి అవసరమవుతుంది. భూసేకరణ చట్ట ప్రకారమే చేపడతామని చెప్పారు. ఈ మేరకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ వేయడానికి సిద్దిపేట ఎస్డీ కార్యాలయానికి సమాచారం పంపించినట్లు తెలిపారు.

30, 31 తేదీల్లో కళా ఉత్సవ్

సిద్దిపేట టౌన్: ఈ నెల 30, 31 తేదీల్లో జిల్లాలో తొమ్మిది, పదో తరగతి, ఇంటర్ ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు 'కళా ఉత్సవ్-2017' పోటీలు నిర్వహిస్తున్నట్లు విద్యాధికారి కృష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోటీలు ఉంటాయన్నారు. ఏక్ భారత్-శ్రేష్ట భారత్ ఇతివృత్తంగా సంగీతం (పాటలు), నృత్యం, థియేటర్ (డ్రామా), దృశ్య కళలు ఒక్కరిగా, బృందాలుగా పోటీలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. 30న పాటలు, దృశ్యకళలు, 31న, నృత్యం, థియేటర్ పోటీలు ఉంటాయని, ఉదయం 10 నుంచే ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని, సంబంధిత ప్రయాణ ఖర్చులు విద్యాశాఖ నుంచి చెల్లిస్తామన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే వారు సొంత ఖర్చులపైనే రావాలని, ఎలాంటి వసతులు ప్రత్యేకంగా ఉండబోవన్నారు. పాఠశాలలు, కళాశాలల నిర్వాహకులు ఆసక్తి కలిగిన విద్యార్థులను పంపించాలని సూచించారు.

సెప్టెంబరు చివరి నాటికి శతశాతం శౌచాలయాలు



మాట్లాడుతున్న డీపీఓ సురేశ్‌బాబు

న్యూస్‌టుడే, సిద్దిపేట రూరల్: జిల్లాను శతశాతం శౌచాలయాలు నిర్మించుకున్న జిల్లాగా మార్చాలని జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ బాబు అన్నారు. సిద్దిపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జిల్లాలోని 9 మండలాలకు చెందిన ఐకేపీ సిబ్బందికి సంపూర్ణ పారిశుద్ధ్యంపై ఒకరోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . జిల్లాను అన్ని అంశాల్లో ఆదర్శంగా నిలిపేందుకు అంతా కృషి చేయాలన్నారు. శతశాతం శౌచాలయాల నిర్మాణంలో వెనుకబడిన గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి రోజూ పురోగతిపై సమావేశాలు నిర్వహించాలన్నారు. వచ్చే నెల మూడో వారానికి శతశాతం శౌచాలయాలు నిర్మించేలా తగు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించి శౌచాలయాల ప్రాధాన్యంపై వారికి అవగాహన కల్పించాలన్నారు.

1న జిల్లా స్థాయి పోటీలు

చేగుంట, న్యూస్‌టుడే: వచ్చేనెల 1న చేగుంటలో ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కత్తిసాము, స్కే మార్షల్ ఆర్ట్స్, జీత్‌కునేడో పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సింహాచలం, శిక్షకుడు కరణం గణేష్‌రవికుమార్ తెలిపారు. అండర్-14, 17, 19 బాలబాలికలకు ఈ పోటీలు చేగుంటలోని శ్రీ కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు ఆ రోజు ఉదయం 9 గంటలకు జన్మదిన ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు.